# తెలుగు జ్యోతి




**తెలుగు కళా సమితి వారి**

**దీపావళి ప్రత్యేక సంచిక : అక్టోబర్ – నవంబర్ 2019**



సిలికానాంధ్ర మనబడి
( WASC గుర్తింపు పొందిన ఏకైక తెలుగు విద్యాలయం)
ACCREDITED
10+ దేశాలు
30+ రాష్ట్రాలు
250+ ప్రాంతాలు
తెలుగు
చదవడం
వ్రాయడం
మాట్లాడడం
నేర్చుకోండి
12 సం||లు
55000+
విద్యార్ధులు
1500+
భాషాసేవకులు
గుర్తింపు
• పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గుర్తింపు
• అమెరికాలోని వివిధ స్కూల్ డిస్ట్రిక్ట్‌లలో ప్రపంచభాషగా (World Language Credit) గుర్తింపు
• ప్రఖ్యాత WASC సంస్థచే గుర్తింపు
పరీక్షలు
• ప్రకాశం, ప్రభాసం విద్యార్థులకు విశ్వవిద్యాలయం పరీక్షలు
• సుశిక్షితులైన ఉపాధ్యాయులచే శిక్షణ
కార్యక్రమాలు
• పిల్లల పండుగ, తెలుగు మాట్లాట, బాలానందం, మనపద్యం, తెలుగుకుపరుగు, పలుకుబడి, పద్యనాటకం, నాటకోత్సవం, బాలరంజని(మొబైల్ యాప్).....
మనబడిలో చేర్పించండి!
తెలుగుభాష నేర్పించండి!!
Join ManaBadi - Learn Telugu
తెలుగు కళా సమితి (న్యూ జెర్సీ)
కుటుంబ సభ్యులందరికీ
దీపావళి శుభాకాంక్షలు!
తరగతులు
బాలబడి | ప్రవేశం | ప్రసూనం
ప్రకాశం | ప్రమోదం | ప్రభాసం
4-6 సం|| - బాలబడి
6+ సం || - ప్రవేశం
Visit : manabadi.siliconandhra.org
Email : manabadi@siliconandhra.org
Contact: 1-844-626-BADI (2234)
Follow us on : /SiliconAndhraManaBadi

# తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society, Inc.

A tax exempt and not for profit corporation: Tax Id# 22-2534166
9 Yardley Ct, Franklin Park, NJ 08823: **http://www.tfas.net**



**Board of Trustees 2018-2020**

**President**
**Sudhaker Uppala**
9 Yardley Ct,
Franklin Park, NJ 08823
(732) 491-6503
*president@tfas.net*

**Vice President**
**Ranga Madisetty**
5 Woodbury Ct,
Edison, NJ 08820
(732) 470-7055
*vicepresident@tfas.net*

**Secretary**
**Madhu Rachakulla**
14 Clemmens Ct
Edison, NJ 08820
(913) 220-9172
*secretary@tfas.net*

**Treasurer**
**Renu Tadepalli**
12 Mistflower Lane
Princeton Jn, NJ 08550
(732) 539-2848
*treasurer@tfas.net*

**Membership Services**
**Damu Gedala**
(856) 577-7112
*membership@tfas.net*

**Cultural & IT Services**
**Venu Yeluri**
(908) 397-7914
**Prameela Gopu**
(732) 670-6575
*events@tfas.net*
*it@tfas.net*

**Youth Services**
**Jyothi Gandi**
(732) 208-9599
*youth@tfas.net*

**Community Services**
**Usha Darisipudi**
(732) 718-4184
*community@tfas.net*

**Advisors**
**Anand Paluri (Chair)**
**Sudhaker Rayapudi**
**Ram Kolluri**
**Dr. Janani Krishna**
**Hari Eppanapally**

**Telugu Jyothi**
**Vignan Kumar Utukuri**
Editor


## అధ్యక్షుని కలం నుండి...



తెలుగు కళా సమితి సభ్యులకు, శ్రేయోభిలాషులందరికీ దీపావళి శుభాకాంక్షలు. లక్ష్మీదేవి పూజలు, మంగళ హారతులు, టపాసుల కాల్చడం, సోదర సోదరిమనుల ఆత్మీయ కలయిక, కమ్మని వంటలు ఎన్నెన్నో సంబరాలు. తెలుగు వారే కాదు, హిందువులందరూ సరదాగా జరుపుకొనే ముఖ్యమైన పండగ ఇది. మీరందరూ ఈ పండగను ఆనందంగా జరుపుకొన్నారని భావిస్తున్నాను. ఈ పండగ సంబరాలను మనందరం మరొకసారి చేసుకొందాం నవంబర్ 16 నాడు తెలుగు కళా సమితి ఆధ్వర్యంలో.

ఈ సంవత్సరంలో తెలుగు కళా సమితి ఎన్నెన్నో చక్కని కార్యక్రమాలు నిర్వహించింది. ముఖ్యంగా గత నాలుగునెలల్లో అరడజను కార్యక్రమాలు నిర్వహించాము. వీటిని విజయవంతం చేసిన మీ అందరకు కృతజ్ఞతలు. ఈ సంవత్సరంలో నిర్వహించిన కార్యక్రమాలు,

1. సంక్రాంతి సంబరాలు (జనవరి 27)
2. త్రిమూర్తి డే (మార్చి 31)
3. ఉగాది సంబరాలు (ఏప్రిల్ 20)
4. యోగా కార్యక్రమం (జూన్ 22)
5. చిత్రలేఖనం శిక్షణ తరగతులు (జులై 14 – 23)
6. శ్రీ జొన్నవిత్తుల రామ లింగేశ్వరరావు మరియు శ్రీ వడ్డేపల్లీ కృష్ణ గార్లతో సాహితీ కార్యక్రమం (జులై 28) – నాట్స్ తో కలిసి
7. వేసవి వనభోజనాలు (ఆగస్టు 4)
8. డా. మేడసాని మోహన్ గారిచే సాహితీ కార్యక్రమం (ఆగస్టు 25) –తానాతో కలిసి
9. శ్రీ అయ్యగారి శ్యామ సుందరం వీణ కచేరీ (సెప్టెంబర్ 22)
10. ఆటల పోటీలు, నృత్య, సంగీత పోటీలు (అక్టోబర్ 5, 13, 20)

ఇవే కాకుండా ఇంకొన్ని కార్యక్రమాలకు మా చేయూత నిచ్చాము. మచ్చుకు కొన్ని – శ్రీ రామాచారిగారి సంగీత శిక్షణ, టాటా వారి బతుకమ్మ సంబరాలు, వేగేశ్న సంస్థకు నిధుల సేకరణ సహాయం, శంకర నేత్రాలయ నిధుల సేకరణ,

మీ అందరి సహాయ సహకారాలతో మరిన్ని చక్కటి కార్యక్రమాలు చేయాలని మా సంకల్పం.

మీ విమర్శలని, సలహాలని పంపించాలని నా మనవి.

**మీ**

**అనంత సుధాకర్ ఉప్పల**

**అధ్యక్షులు, తెలుగు కళా సమితి**

# విషయ సూచిక


| | |
|---|---|
| అధ్యక్షుని కలం నుండి | 1 |
| సంపాదకీయం | 3 |
| మనసు పుస్తకం : ఉప్పల పద్మ – కవితల పోటీలో మూడవ బహుమతి గ్రహీత | 5 |
| మాతృమూర్తి : సింహప్రసాద్ – కథల పోటీలో మూడవ బహుమతి గ్రహీత | 7 |
| అలుపెరుగని పోరాటం : నేమాని సుజనా దేవి – కవితల పోటీలో ప్రథమ బహుమతి గ్రహీత | 15 |
| రికోటా చీస్ బర్ఫీ : స్రవంతి వల్లభనేని | 17 |
| మొక్క జొన్న పిండి జంతికలు : బోగా మనోహర – వంటల పోటీలో ప్రత్యేక బహుమతి గ్రహీత | 17 |
| భవ్యసంగమం : దుర్గాప్రసాద్ – కవితల పోటీలో ద్వితీయ బహుమతి గ్రహీత | 19 |
| సినీ ప్రహేళిక : దరిసిపూడి ఉష | 19 |
| చేయని తప్పు : నేమాని సుజనా దేవి – కథల పోటీలో మొదటి బహుమతి గ్రహీత | 21 |
| మైసూర్ బజ్జి : వేట రత్న | 25 |
| ప్లీజ్, మాకూ బతకాలనివుంది! : 'తిరుమలశ్రీ' – కథల పోటీలో రెండవ బహుమతి గ్రహీత | 26 |
| పాస్తా తో రెండు తెలుగు వంటకాలు : కురిచేటి మీన | 29 |
| **Wills and Estate Planning in New Jersey - What you need to know : Ram Kolluri, MBA CFP®** | 31 |
| పరిష్కందులు : పింగళి వెంకట రమణ రావు | 35 |


## From TFAS Events ( July 2019 - Sept 2019)


| | |
|---|---|
| శ్రీ జొన్న విత్తుల రామ లింగేశ్వర రావు మరియు శ్రీ వడ్డేపల్లి కృష్ణ గార్లతో సాహితీ కార్యక్రమం : చిత్ర మాలిక | 20 |
| డా. మేడసాని మోహన్ గారిచే సాహితీ కార్యక్రమం – చిత్ర మాలిక | 22 |
| శ్రీ అయ్యగారి శ్యామ సుందరం వీణ కచేరీ : చిత్ర మాలిక | 28 |
| TFAS Event Accounts | 30 |
| వేసవి వనభోజనాలు : చిత్ర మాలిక | 34 |
| LMA Workshop : చిత్ర మాలిక | 36 |


ముఖచిత్రం – శ్రీ మోక విజయకుమార్ గారు

**Opinions expressed in this volume are those of the authors and not of TFAS.**

# సంపాదకీయం



సాహిత్యానికి సాంఘిక ప్రయోజనం ఉండాలా, ప్రచురించిన ప్రతి రచనకీ ఏదో ఒక రకమైన సార్థకత ఉండాలా అన్నవి చాలా పెద్ద పెద్ద ప్రశ్నలు. అత్యంత చర్చనీయాంశాలు. విద్యార్థి దశలో సాహిత్య ప్రయోజనం లేని రచనకి విలువెందుకూ గౌరవమెందుకూ అని వేదికెక్కి గొంతు చించుకున్న వాడినే ఐనా జుట్టు రాలే కొద్దీ వచ్చిన అనుభవంతో నా అభిప్రాయం మార్చుకున్నాను. ఆ విషయం మీద ఈ అతి చిన్న వ్యాసం చదవండి.

సాహిత్యం అనేక రకాలు. అందులో కొన్ని ఏమిటంటే, in no particular order of importance:

ఒక పక్క మత/ వేదాంత పరమైన సాహిత్యం: .... గగనానికి ఇలకూ .... నిచ్చెన కట్టటానికి చేసే ప్రయత్నం అది. ఇది కేవలం నేల విడిచిన సామని కొందఅన్నా, ఏ సమాజంలోనైనా ఏ కాలంలోనైనా చాలా మందికది పట్టుగొమ్మ

పూర్తిగా మఱొక చివర సైద్ధాంతిక/ విప్లవాత్మక సాహిత్యం: ... పదండి ముందుకు, పదండి తోసుకు ... అని యావత్సమాజాన్నీ మడత పెట్టి మార్చేశే ప్రయత్నం. అదే పురోగతని వారంటే అది నిస్సంశయంగా తిరోగమనమని మఱికొందఱు.

ఇక భావ కవిత్వం: అది సాంఘిక ప్రయోజనం అన్న ప్రశ్నని పూర్తిగా పక్కన పెట్టే వ్యవహారం అనిపించినా మనిషి మనసు లోని, లోలోని లోతుల్ని తరచి తోడి అందమైన భాషతో అర్థం చేసుకునే ప్రయత్నం, A great psychological endeavour.

అవధాన ప్రక్రియ: ఇది కవిత్వం కాదు కానీ ఒక బ్రహ్మాండమైన కవితా కసరత్తూ, భాషా గారడీ. ఇటువంటి కసరత్తులు భాషకీ సాహిత్యానికీ కవిత్వానికీ మెదడుకి పదును పెట్టడానికీ చాలా అవసరం. అది మన తెలునాటనే ప్రశస్తమవడం మనకందరికీ గర్వ కారణం.

ప్రేమ కవిత్వం, హాస్య కవిత్వం: '... మధ్యే మధ్యే .... సమర్పయామి ...'. భోజనంలో నైనా జీవితంలోనైనా షడ్రసాలూ షడ్రుచులూ లేకపోతే బ్రతుకు దుర్భరం

గురజాడ వారి నుంచీ మనకి వాడుకలోకి వచ్చిన సాంఘిక విషయాలమీద చేసే కవిత్వం: ఇదే సాంఘిక ప్రయోజనానికి అవసరమైనది, ఇది తప్ప మఱే కవిత్వమూ అక్కరలేదని కొంత మంది వాదన.

ఇదంతా ఇప్పుడు వ్రాయడానికొక మూల కారణం, ఒక ulterior motive ఏమిటంటే: ఏ పత్రిక సంపాదకులైనా కోరుకునేది అర్థవంతమైన రచనలు ప్రచురించాలనీ, ఆ రచనలు పాఠకులలో ఆలోచన రేకెత్తించాలనీ, తమ పత్రిక, చదివిన వెంటనే చిత్తు కాగితాల బుట్ట లోకి ప్రయాణం చేయకూడదనీ. గత ముప్పై ఐదు సంవత్సరాలుగా తెలుగు జ్యోతి ధ్యేయం 'మన తెలుగు తల్లికి (చేతనైనన్ని) మల్లెపూదండలు' వేయడం, మన సమాజ పరిస్థితులు తేనెలూరు తెలుగు లో చెప్పుకోవడం. సిద్ధాంతాలకీ రాజకీయాలకీ దూరంగా ఉండడం. ఇక ఈ సంచికలో:

ఇంకా మన సమాజం స్త్రీని అమానుషంగా 'గొడ్రాలు' గా దూషిస్తున్నదని చెప్పారు, 'చేయని తప్పు' లో నామాని సుజనా దేవి గారూ, 'పరిష్కందులు' వ్రాసిన రమణ రావు గారు

భ్రూణ హత్యా మహా పాతకం అని వల్లె వేసే మన సమాజం, స్త్రీ పుటకకే మోకాలొడ్డుతోందని ఆక్రోశించారు 'ప్లీజ్ మాకు బతకాలని ఉంది' అన్న కథలో తిరుమలశ్రీ గారూ, 'మతృమూర్తి' కథ వ్రాసిన సింహప్రసాద్ గారు

మహిళా జీవనం 'దిన దిన గండం' అన్నారు 'అలుపెరగని పోరాటం' వ్రాసిన సుజనా దేవి గారు. 'మహిళా కమండల్ని' అని ముగిసిన ఈ కవిత చదవగానే రూపాయి బిళ్ళంత కుంకుమ బొట్టు పెట్టుకుని జై జవాన్ అని సింహ గర్జన చేసి బంగ్లా దేశ్ అవతరణకి దోహదం చేసిన ఇందిరా గాంధీ గుర్తుకొచ్చింది నాకు.

దుర్గాప్రసాద్ గారి 'భవ్య సంగమం' ఒక అందమైన వసంత ఋతు సంహారం

మనసు మూగదైనా బాసున్నది దానికీ అని మఱోసారి చెప్పారు, 'మనసు పుస్తకం' వ్రాసిన పద్మ గారు

ఈ దీపావళి పోటీల కి ఇటువంటి అర్థవంతమైన రచనలు పంపిన రచయితలందఱికీ ధన్యవాదాలు.


## సంపాదక వర్గం

**ఊటుకూరి విజ్ఞాన్ కుమార్ (Editor), లంకా వేంకట కృష్ణా రావు,**

**బొగ్గవరపు లవ కుశ, తాడేపల్లి కుమార్, సంగుభొట్ల లత**

**BOT Representatives**

**దరిసిపూడి ఉష (Associate Editor), గండి జ్యోతి**

# Telugu Fine Arts Society

## Board of Trustees : 2018 - 2020



Sudhaker Uppala
President



Ranga Madisetty
Vice President



Madhu Rachakulla
Secretary



Renu Tadepalli
Treasurer



Venu Yeluri
Cultural & IT Chair



Prameela Gopu
Cultural & IT Chair



Jyothi Gandi
Youth Chair



Damu Gedala
Membership Chair



Usha Darisipudi
Community Chair

## Advisory Board



Anand Paluri
Chair



Ram Kolluri
Member



Sudhakar Rayapudi
Member



Dr. Janani Krishna
Member



Hari Eppanapally
Member

## Telugu Jyothi

Vignana Kumar Utukuri
Editor



# మనసు పుస్తకం

**ఉప్పల పద్మ**

(దీపావళి కవితల పోటీలో మూడవ బహుమతి గ్రహీత!)

విజ్ఞాన  సాధనకై
కొలువు దీరిన  పుస్తకాలు కోకొల్లలు   ..
పృథ్విపై వికసించిన అక్షర కుసుమాలు అనంతాలు   ..
చదువరులంతా చెంత  చేర్చుకోగల  పుస్తకాలే  ఇవన్నీ..
చదివినకొద్దీ  ఒదిగి పోగల  భావాలే  ఇవన్నీ ..
అర్థం  కానిదీ..
అంతు చిక్కనిదీ..
మనసు పుస్తకం ఒక్కటే

కంటికి కనిపించని అక్షరాలు
పలుకుకందని పద బంధాలు
భావం వినిపించని  వాక్యాలు

అరువు తీసుకోవటానికి  కుదరనిది
వారికి మాత్రమే సొంతమైనదీ
చదవాలని  ఎంత ఉన్నా
చదువరులెవరికీ చిక్కని  మాయ పుస్తకం ఇది..

లెక్కకు మిక్కిలి  పేజీలు
పేజీ పేజీ కో కొత్త మలుపు
పేరా పేరాకో కొస మెరుపు
అందమైన జ్ఞాపకాలు
అలవి కాని ఆనందాలు
అవ్యక్త భావాలు
కోరికల సుడిగుండాలు
కలలు రేపిన  కల్లోలాలు
అవహేళనలు
ఛీత్కారాలు
అదును చూసి కాటేసిన  విషపు  నాగుల కోరల గురుతులు

ప్రతి పేజీ  ప్రత్యేకమైనదే..
పంటికింది  రాయిలా
పంచభక్ష్య పరమాన్నంలా
ఒక్కో పేజీ లో ఒక్కో అనుభూతి
ఎవరికి వారు చదువుకోవలసిందే  ...

మరొకరు చదవటానికి
కంటికి అందదు
జిహ్వకి  చిక్కదు
చేతికి  స్పృశించదు
సృష్టిలో విశ్వామిత్ర  సృష్టిని  తలపిస్తుంది
చివరి పేజీ చిరునామా ఎరుగని ఉద్గ్రంథమై
ఉర్విపై ఉత్తమ  గ్రంథమై..
మనసు పుస్తకం మనసు మనసులో చిరకాలం  నిలుస్తుంది

**- కవయిత్రి**


ZASHNN

With Best Compliments From:

Zashnn Creations LLC / ZERSEY GIRL
Exclusive Designer Studio for Trendy, Beautiful Indian Sarees- Banaras, Uppada, Kalamkari, Gadwal, Chanderi and Kanjeevaram, Banaras Georgettes and other accessories.

Address: 11 Roosevelt Ave, Carteret, NJ 07008.
Email: Zashnncreations@gmail.com
www.zashnn.com | www.facebook.com/zerseygirl | Ph: 646-427-8134

By Appointment Only


**This page is sponsored by: Sri Venu Oruganti**


తెలుగు కళా సమితి
Telugu Fine Arts Society
New Jersey
A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org
Deepavali Celebrations
దీపావళి సంబరాలు
Grand Sponsor
Grand Sponsor
NATS
North America Telugu Society
November 16th, Saturday - 2.00 PM to 11.00 PM
Venue : Hammarskjold Middle School, 200 Rues Ln, East Brunswick, NJ 08816
LEGENDARY MUSIC DIRECTOR
KOTI LIVE IN CONCERT
Silpa Rao
Prasad Simhadri
Sumangali
Srikanth Sandugu
Imitation Raju
Meher Chanti
M Live Band
Sahitya (MC)
• Drama
• Sports, Literary Winners Awards
• Dance & Musical performances from Local talent
• Literary Event
• Cultural Competition Awards
TICKET PRICING
Regular: $12 (member), 15 (non-member), $10 (child)
Family of 4 : $40 (members)
$50 (non-members)
Silver $25 Gold $50 VIP $100
Buy tickets online @ www.tfas.net
Various sponsorship packages are available.
digitalaya • +91 9246 578 478
Shopping
Deepavali Vindu Bhojanam
5.30PM to 6.30PM
Prizes for Winners
Vendors are Welcome
For additional details contact:
Sudhaker Uppala 732 491 6503 • Ranga Madisetty 973 207 0132 • Madhu Rachakulla 913 220 9172 • Renu Tadepalli 848 248 7285
Damu Gedala 856 577 7112 • Prameela Gopu 732 670 6575 • Venu Yeluri 908 397 7914 • Jyothi Gandi 732 208 9599 • Usha Darisipudi 732 718 4184
Supporters/Sponsors
Media Partners
TANA
NATA
ATA
DAKSHIN
NEW YORK LIFE
UTSAV
Travel Bag
Vynam
mana tv
TV5
TV9
GK TV
TV ASIA
TNI
NTV
TELUGU NRI RADIO
YOYO TV
SUNRISE TV

# మాతృమూర్తి

**- సింహప్రసాద్**

(దీపావళి కథల పోటీలో మూడవ బహుమతి గ్రహీత!)

"కంగ్రాట్స్. నువ్వు తల్లివి కాబోతున్నావు!"

డాక్టర్ మాటలకు మందాకిని ముఖంలోకి ఆనందం వెల్లువలా తోసుకొచ్చింది.

ఒక మధురమైన అనుభూతి తరంగం గుండెల్లో ఉవ్వెత్తున లేచింది. ఉద్విగ్న అవుతూ, "థాంక్యూ డాక్టర్" అంది.

"ఇక నుంచి నువ్వు తీసుకునే ఆహార ప్రభావమూ, నీ మనఃస్థితి ప్రభావమూ బిడ్డ మీద ఎక్కువగా ఉంటాయి. సో బీ కేర్ ఫుల్..."

చిన్నగా నవ్వుతూ తలాడించింది.

డాక్టర్ రాసిచ్చిన మందులు కొనుక్కుని క్లినిక్‌లోంచి బయటపడింది.

వెంటనే హిమాలయ్‌కి ఫోన్ చేసి చెప్పాలని సెల్ అందుకుందల్లా ఆగిపోయింది. 'ఇలా కాదు. స్వయంగా చెప్పాలి. అప్పుడతడి మహదానందాన్ని కళ్ళారా చూసి పొంగిపోవాలి' అనుకుంది.

మందాకిని కాళ్ళు గాలిలో తేలిపోతున్నాయి. శరీరంలోని అనువణువూ వింత భావనతో పరవశించి పోతున్నాయి.

గొప్పదేదో సాధించిన అనుభూతి. అణచినా అణక్కుండా పొంగి వస్తోన్న ఆనందం. మాటల్లో నిర్వచించలేని అపూర్వానుభూతి.

తను తల్లికాబోతోంది!

ఆడజన్మ సార్థకత దేనిలో వుందంటారో అది చేజిక్కించుకోబోతోంది. తన చిన్ని పొట్టలో చిన్నారి బిడ్డ ఊపిరి పోసుకుంది. తన రక్త మాంసాలు పంచుకుని పుట్టబోతోంది!

తనలోంచి ఓ జీవి రూపుదిద్దుకుని ఈ విశాల ప్రపంచంలో అడుగిడబోతోంది!

ఓహ్! ఎంత అద్భుతం! ఎంత ఆనందం!

ఇంటికెలా వెళ్ళిందో ఆమెకే తెలీదు.

ఆటో దిగుతోన్న మందాకిని వంక చిత్రంగా చూశాడామె భర్త హిమాలయ్. "ఏంటోయ్ ప్రపంచాన్ని జయించినట్టు పొంగిపోతున్నావు. ఏంటి కథ?" చిన్నగా నవ్వుతూ అడిగాడు.

తలెత్తి అతడి ముఖంలోకి చూసింది.

తనకి ఈబంగారు వరం లభింపజేసిందతడే- అన్న ఊహ మదిలో కదిలింది. మనస్సులో మధుర మంజుల భావనలు ఝల్లుమన్నాయి. సిగ్గుతో కనురెప్పలు వాలిపోతుంటే అతడ్ని సమీపించి చేతి మీద ముద్దు పెట్టుకుంది.

అప్రతిభుడయ్యాడు. "ఇదేంటి డియర్...?"

"మీరు..మీరు.. తండ్రి కాబోతున్నారు..."

నిశ్చేష్టుడై చూశాడు. ఒక్క క్షణమే. మరుక్షణం జలపాతమై చుట్టేశాడు. ఉక్కిరి బిక్కిరి చేశాడు. ముద్దుల వర్షం కురిపించాడు.

"థాంక్యూ డియర్. థాంక్యూ వెరీమచ్. మనింట్లోకి కొత్త మెంబర్ రావాల్సిన సమయం వచ్చిందనుకుంటున్నాను. ఇంతలో శుభవార్త చెప్పేశావు. సాయంత్రం నీకో గొప్ప గిఫ్ట్ ఇస్తాను డార్లింగ్"

"ఆఖరి గిఫ్టా?" గబుక్కున అంది.

"అదేం మాట?"

తుళ్ళిపడింది. తను సరదాగానే అంది. కానతడలా అనేసరికి గుండె లోతుల్లో ఏదో తెలీని భయం నీడ కదిలి కలవరపెట్టింది. కనురెప్పల మాటున సన్నని కన్నీటి పొర కదలబోతోంటే నిగ్రహించుకుంటూ, నవ్వు తెచ్చుకుంటూ అంది "ఇకపైన మీ గిఫ్టులన్నీ మన బుజ్జికే కదా!"

"ఓహ్. అదా. ఆ బుజ్జిని కన్న తల్లివి నిన్ను మరచిపోతానా! ముందీ న్యూస్ మీ వాళ్ళకీ, మా వాళ్ళకీ చెప్పెయ్యాలి. కమాన్..." హడావిడి చేస్తూ అందరికీ ఫోన్ చేసి చెప్పాడు హిమాలయ్.

అంతా అభినందనలు గుప్పించేసరికి ఏనుగు ఎక్కినట్టు సంబరపడ్డారిద్దరూ.

అప్పుడు గుర్తురాగా గబుక్కున లోపలికెళ్ళి రసగుల్లా తెచ్చి అతడి నోట్లో కుక్కింది. అతడూ అలాగే చేసి, చటుక్కున ఆమె పొట్ట మీద ముద్దు పెట్టుకున్నాడు.

అతడి జుట్టు చెదరగొడుతూ, "ఇక మీ చిలిపి పనులకు స్వస్తి చెప్పాలి" అంది.

కన్ను గీటి నవ్వాడు. "అవునూ. నువ్వు నాకు బుజ్జి బాబునిస్తున్నావా, బుజ్జి పాప నిస్తున్నావా?"

With Best Compliments from

## Dr. Mohan Patalolla & Family



---

With Best Compliments from

## Amara Family



"మీ కెవరు కావాలి?" అదుర్తోన్న గుండెల్తో అడిగింది.

"ఫస్ట్ ఇష్యూ కదా. ఎవరైనా బుజ్జిగాణ్ణే కోరుకుంటారు. అది నేచురల్. వంశోద్ధారకుణ్ణి ప్రసాదిస్తావు కదూ?"

ఆమె ముఖం పాలిపోయిందొక్కసారిగా. ఏదో తెలీని కలవరం కలత పెడుతోంటే చిన్నగా కంపించింది. "ప్రయత్నిస్తాను..."

"ప్రయత్నించడం కాదోయ్. ఆ దేవుడితో దెబ్బలాడైనా సరే బాబునే కనాలి. అయ్ వాంట్ సన్ డియర్. ఛలో గుడికెళ్దాం. దేవుడికీ ఓ అప్లికేషన్ పెట్టేద్దాం పద..."

ఇద్దరూ గుడికెళ్ళి వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక అర్చన చేయించారు.

మండపంలో చతికిల బడుతూ అన్నాడు "నా కోరిక తీర్చమని దేవుణ్ణి కోరుకున్నావు కదూ?"

చిన్నగా తలాడించింది.

"గుడ్. నాకు తెలుసు డియర్. మన ఆశ, ధ్యాస, ధ్యానం, కోరిక, ప్రార్థన అన్నీ మన యువరాజు గురించే"

సరిగ్గా అప్పుడు గుడి గంటలు మోగాయి.

అతడి ముఖం వెయ్యి వాట్ల బల్బయ్యింది. "చూశావా. నా మాట సత్యం పునఃసత్యం"

ఆమె మాట్లాడలేదు. ఏవో తెలీని భయాలు గుండె గదిలో పడగలు విప్పి బుసలు కొట్టసాగాయి!

ఆ మర్నాడూ అతడా విషయం వదల్లేదు.

"నేను చాలా లక్కీని మందాకినీ. నేను కోరుకున్నదేదీ నాకు దక్కకుండా పోలేదు. ఒకటో తరగతి నుంచీ కూడా ఫస్ట్ లేదా సెకండ్ ర్యాంక్‌తో పాసవుతూ వచ్చాను. ఇంజినీరింగులో డిస్టింక్షన్ వచ్చింది. చక్కని ప్యాకేజ్‌తో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్నయ్యాను. చక్కని చుక్క నా భార్యగా రావాలని కోరుకున్నాను. ఈ అందాల బరిణె నా అర్ధాంగి అయ్యింది. ఇప్పుడు బాబు పుట్టాలని కోరుకుంటున్నాను. పుట్టి తీరతాడు..."

అతడు ఉత్సాహతరంగంగా మారి చెప్పుకు పోతోంటే భయం భయంగా వింటూండిపోయింది మందాకిని.

మూడో రోజున పుట్టబోయే బిడ్డ గురించీ, వాడికి పెట్టబోయే పేరు గురించీ, చేర్చాల్సిన స్కూలు గురించీ, చదివించాల్సిన కోర్సు గురించీ కామాలూ, ఫుల్‌స్టాపులూ లేకుండా చెప్పుకు పోతోంటే నివ్వెరబోతూ వింటూండిపోయింది.

ఆమె గుండెల్లో భయాలు సెలవేస్తున్నాయి మరి!

ఒక దశలో అనుమాన మొచ్చి, "వింటున్నావా?" అడిగాడు.

తడబాటు కప్పి పుచ్చుకుంటూ నవ్వింది. "మీ పగటి కలలు వింటోంటే నవ్వొస్తోంది"

" నో డియర్. ఇవి కలలు కావు రేపటి యదార్థాలు. కావలిస్తే బెట్ కాస్తాను"

"తప్పేపోయింది మహానుభావా. లెంపలేసుకుంటున్నాను. ఇక వదుల్తారా?"

"మన ప్రేమ ఫలానికి వివేక్ అని పెడదామా లేక ప్రమోద్ బావుందా?"

"దానికింకా ఆర్నెల్లు టైముంది గాని ఇక భోజనానికి లేవండి" చెయ్యి పట్టుకుని లేపింది.

ఆమె నడుం చుట్టూ చేయి చుట్టేసి తనకి హత్తుకుంటూ అన్నాడు హిమాలయ్. "నీకెలా వుందోగాని మందాకినీ, నాకు చాలా ఎక్సైట్‌గా వుంది. థ్రిల్లింగా వుంది. ఓహ్! మనం అమ్మానాన్నా కాబోతున్నాం. బుజ్జికొండ బుడి బుడి అడుగులు వేసుకుంటూ వచ్చి కాళ్ళకు చుట్టేస్తాడు. నా వీపు ఎక్కి గుర్రం ఆట ఆడడానికి మారాం చేస్తాడు. ఆఫీసులో టీమ్ లీడ్‌ని అయితేనేం వాడికి డాడీనే కదా..."

అంతకంతకూ అతడు ఆనందోద్వేగంతో రెచ్చిపోతోంటే ఆమె తనలో తను ముకుళించుకుపోసాగింది. ఏదో తెలీని ఒత్తిడికి లోనవుతూ కలత నిద్రపోతోంది.


మందాకిని అత్తమామలు నాలుగు రకాల మిఠాయిలు తీసుకునొచ్చారు.

"ఇంట్లో కాచిన నేతితో వీటిని చేశాను మందాకినీ. నువ్వు ఎంత పుష్టికరమైన ఆహారం తీసుకుంటే మా మనవడు అంత పుష్టిగా ఆరోగ్యంగా పుడతాడు. కుంకుమ పువ్వు తెచ్చాను పాలలో కలుపుకుని తాగు. ఎర్రని కన్నయ్యలా ఉండాలి సుమా" అంది అత్తగారు.

"మనవడే పుడతాడో మనవరాలే పుడుతుందో ఇప్పుడే ఎలా చెప్పగలమే" అన్నారు మామగారు.

"మీరలాంటి అశుభం మాటలనకండి. ఖచ్చితంగా మనవడే పుడతాడు. మన వంశంలో అందరికీ మొదటి కాన్పులో మగబిడ్డే పుట్టాడండీ. మందాకినీ వాళ్ళింట్లోనూ వాళ్ళ నాన్నా, తాతా కూడా మొదటి సంతానమే"

"అవుననుకో. ఎప్పుడూ అలాగే జరగాలని రూలేం లేదు కదా!"



Travel Bag
5:26
Travel Bag
Mobile
Password
Forgot Password?
SIGN IN
Don't have account ? SIGNUP
Domestic or International Travellers Network Across 195 Countries
looking for travel companion for your parents coming from india?
Send or Receive Medicine, Documents, Phones, Laptop to your beloved ones In India or USA?
Traveling to India or USA and have some empty space in your suitecase to carry items?
App Store
Google Play
Don't worry Travel Bag App Is here to solve all your problems

"మీకేం తెలీదు. మీరూరుకోండి. మనకి మనవడే పుడతాడు. కనకదుర్గమ్మ తల్లికి ముక్కుపుడక సమర్పిస్తానని మొక్కుకున్నాను కూడానూ"

"అంటే నువ్విచ్చే ముక్కు పుడక్కోసమైనా మగపిల్లాణ్ణి పుట్టిస్తుందంటావు. బావుందే"

ఆయన నవ్వుకి చిర్రెత్తుకురాగా, "నేను చెప్పినట్టే జరుగుద్ది గాని మధ్యలో మీరు తల దూర్చకండి" అందావిడ. మరి నోరు తెరిచే సాహసం చెయ్యలేదాయన.

వారి సంభాషణంతా వింది మందాకిని.

అత్తగారు తననో కూతురిగా చూస్తోంది తప్ప ఏనాడూ కోడలిగా చూడలేదు. ఆప్యాయంగా హత్తుకుంది తప్ప అధికారం ప్రదర్శించలేదు. అలాంటి ఆమె మనవణ్ణి కోరుకుంటోంది. ముడుపులూ కడుతోంది. ఆమె కోరిక తీరకపోతే ఆమె ఎలాగైనా మారవచ్చు. తనని రాచి రంపాన పెట్టనూ వచ్చు!

ఆమెలో భయాలు మరింత వికృత రూపం దాల్చసాగాయి.

"అలా ఉన్నావేం మందాకినీ. ఒంట్లో నలతగా ఉందా" మామగారి మాటలకు తడబడింది.

"అహ లేదు లేదు..."అంటూ లేచి లోపలి కెళ్ళిపోయింది.

"కోడలి పొట్ట చూశారా? ఆరో నెల వచ్చినా చిన్నగానే ఉంది. ఖచ్చితంగానే కొడుకునే కంటుంది" అంది అత్తగారు.

"ఎవరైనా ఒకటేలేవే"

"మీరు మరీనూ. ఇద్దరూ ఒకటెలా అవుతారు? పుత్రుడైతే పున్నామ నరకం నుంచి తప్పిస్తాడు"

"పుత్రికైతే కన్యాదాన ఫలం దక్కిస్తుంది"

మొగుడి వంక మిర్రి చూసిందావిడ. ముసి ముసిగా నవ్వారాయన. మూతి ముడిచింది. "నాకు మనవడే కావాలి. మనవడే పుడతాడు"

"సరే. నీ మాటే నిజం కావాలని కోరుకుంటా"

వారి మాటలు చెవిన బడటంతో మందాకినికి కన్నీళ్ళు పొంగి వచ్చాయి. 'ఏం చేయబోతున్నావు భగవంతుడా!' ఆందోళనతో దేవుణ్ని తలచుకుంది.

ఏడో నెల వచ్చింది. డాక్టర్ స్కానింగ్ చేసి బిడ్డ ఎదుగుదల సక్రమంగా ఉందని చెప్పింది. బీపీ పెరుగుతోందనీ లేనిపోని భయాలూ పెట్టుకోవద్దనీ హెచ్చరించింది.

"డాక్టర్ ... నా కడుపులో ఉన్నది మగబిడ్డేనా?"

ఆశ్చర్య చకితయై చూసింది డాక్టర్. పిమ్మట చిన్నగా నవ్వింది. "ఈ రోజుల్లో ఆ తేడా చూసే వాళ్ళని నిన్నే చూస్తున్నా. ఎవరైనా నీ రక్తం పంచుకు పుట్టిన బిడ్డే. నీ పాలు తాగి పెరిగే బిడ్డే. నీది మహోన్నత మాతృస్థానమే"

"గర్భంలో ఉన్నది ఏ బిడ్డ అన్నది ముందుగా చెప్పకూడదనీ, అలా చెప్పడం నేరమనీ తెలుసు. ప్లీజ్ నేను మోస్తున్నది మగబిడ్డనే కదా?"

"పిచ్చి పిల్లా! అనవసరంగా ఆందోళన పడి నీ ఆరోగ్యం పాడు జేసుకోకు. నువ్విప్పుడు చేయాల్సిందల్లా తీయని తలపుల్లో మునిగిపోతూ మధురానుభూతుల్ని ఆస్వాదించడమే..."

"కాని డాక్టర్, మా వాళ్ళు..."

"వంశోద్ధారకుడు కావాలంటారు. అది అనాదిగా వస్తోన్న దురాలోచన. దుష్ట సాంప్రదాయం. ఇవాళ రేపు ఏ బిడ్డ అయినా ఒకటే. రెక్కలు రాగానే ఇద్దరూ గూడు విడిచి ఎగిరిపోయే వారే. ఒకరు పెళ్లవగానే వెళ్తారు. ఇంకొకరు ఉద్యోగం రాగానే వెళ్తారు. అంతే తేడా. నన్నడిగితే అమ్మాయే బెటర్. అమ్మానాన్నల్ని అప్పుడప్పుడూ అయినా తలచుకుంటారు. అబ్బాయిలైతే తల్లిదండ్రుల బరువు ఎప్పుడు తగ్గుద్దా అని ఆలోచిస్తుంటారు. అలాంటి ఎందర్నో చూసిన దాన్ని. నా మాట విని రేపటి గురించి ఆలోచించి మనస్సు పాడుజేసుకోకు. ఆల్ ద బెస్ట్"

మరి మాట్లాడలేక పోయింది. కాని ఆసుపత్రి గుమ్మం దాటుతోంటే ఓ ఊహ వచ్చి వజ వజ వణికిపోయింది మందాకిని.

డాక్టర్ మాటల్ని విశ్లేషించి చూస్తే తన గర్భంలో ఉన్నది ఆడపిల్లేనని ఆమె చెప్పక చెప్పినట్టన్పించింది. నిలువునా వణికిపోయింది. నిస్సత్తువగా కూలబడింది. కన్నీళ్ళు వరదలా పొంగాయి.

ఇంటికెలా వెళ్ళిపడిందో ఆమెకే తెలీదు!

మందాకిని తల్లీ తండ్రీ వచ్చారు. ఆమెని చూసి లబలబలాడారు.

"ఇలా చిక్కి సగమయ్యావేంటే..."

తల్లి పలకరింపుకి ఏడుపు ముంచుకొచ్చింది. "ఏవయ్యింది తల్లీ..." అని తండ్రి ఆందోళన పడ్డాడు.

కళ్ళు తుడుచుకుంటూ అంది "అహ ఏదో అలా... అంతా ఓకే. ఇంతక్రితమే డాక్టర్ చెప్పింది"

PLATINUM

LET US HELP YOUR DREAM COME TRUE

**1430 OAK TREE ROAD, STE-7**

**ISELIN, NJ 08830**

**OFFICE: 732-515-2997 CELL: 732-208-4389**

**ARE YOU THINKING OF BUYING OR SELLING**

**YOUR BUSINESS, COMMERAL AND RESIDENTIAL IN NEW JERSEY AND PENSYLVANIA.**

**We give you our best service for all your**

**REAL ESTATE/RESIDENTIAL/COMMERCIAL NEEDS**

PLEASE CONTACT **RAO** : 732-515-2997/ 732-208-4389

With Best Wishes from



Dr. Satyaveni Rao

&

Late Dr. Srinivasa K Rao

"మరలా ఏడ్చేశావేంటే. నా గుండెలు గుభేలు మన్నాయనుకో..." తల్లి అంది.

"ఊరికే ... నువ్వు కన్పించే సరికి..."

"ఇద్దరికిద్దరూ సరిపోయారు గానీ పురిటికి నిన్ను తీసుకెళ్దామనొచ్చామమ్మా. సీమంతం కూడా చెయ్యాలి..."

"ఇప్పుడు దాని అవసరం ఏముంది నాన్నా"

"మెడ నిండాక ఒడి నిండాలని ప్రతీ ఆడపిల్లా కోరుకుంటుంది. ఒడి నిండే ముందు నెలలు నిండిన ఆడపిల్లకి సీమంతం చేస్తే పెద్దల ఆశీస్సులు లభిస్తాయి. భయాలూ ఆందోళనలూ తగ్గుతాయి. కాన్పు బాధ తట్టుకోగల స్థైర్యమూ వస్తుంది..." తల్లి వివరించింది.

మారు మాట్లాడలేక పోయింది మందాకిని.

సంగతి విని ఎగిరి గంతేశాడు హిమాలయ్. అతడి తల్లిదండ్రులూ పొంగిపోయారు.

సీమంతానికి బంధుమిత్రులూ ఊరూ వాడా అంతా తరలివచ్చారు. ఫంక్షన్ హాలులో రంగ రంగ వైభోగంగా ఆ వేడుక చేశారు.

చేతుల్నిండా గాజు లేశారు. తలనిండా పూలు పెట్టారు. పసుపు, కుంకుమలు, మిఠాయిలు పండ్లు ఇచ్చారు. 'సుపుత్రా ప్రాప్తిరస్తు' అని ఆశీర్వదించారు.

మందాకిని గుండెల్లో వేదన సుళ్ళు తిరిగింది.

తనకి ఆడపిల్ల పుట్టడం ఖాయం. అంటే వీళ్ళందరి ఆశీస్సులూ వృధాయే కదా- అని మధనపడింది.

ఆమెకి నెలలు నిండాయి. ఇడిడి సమీపిస్తోన్న కొద్దీ ఆమెలో ఆందోళన, ఒత్తిడి అధికాధికం కాసాగాయి. కంటే కొడుకునే కనాలి, లేకపోతే కనక పోవడమే నయం అనుకుంటోంది. ఒకవేళ తన గర్భంలో ఉన్నది పాప అయితే, ఆ పాప చనిపోయి పుడితే బాగుణ్ణనుకునేంతవరకూ వెళ్ళిపోయిందామె ఆలోచన.

పురిటినొప్పులు మొదలవ్వగానే ఆసుపత్రిలో చేర్చారు.

బెస్ట్ విషెస్ చెప్పాడు హిమాలయ్.

నవ్వు రాక ముఖం తిప్పేసుకుంది మందాకిని.

సుమారు మూడు గంటల పాటు పురిటి నొప్పులు పడి బిడ్డని కని సొమ్మసిల్లి పోయింది.

మెలకువరాగానే పొత్తిళ్ళలోని బిడ్డ వంక చూసింది.

బిడ్డ ఆడా?మగా?

ఉత్కంఠ భరించలేక నరాలు తెగిపోయేలా ఉన్నాయి.

"పండంటి బిడ్డని కన్నావమ్మా" ఆనందాన్ని వ్యక్త పరిచారు మామగారు.

"కంగ్రాట్యులేషన్స్ తల్లీ, నా చిన్నారి తల్లి అయ్యింది" అన్నాడు తండ్రి.

"తల్లీ బిడ్డా కులాసాగా ఉన్నారు. అదే పదివేలు " అంది తల్లి.

"మనింట ఆదిలక్ష్మి పుట్టింది మందాకినీ" మురిసిపోతూ చెప్పింది అత్తగారు.

భర్త వంక చూసింది.

అతళ్ళో ఏ మూలో పిసరంత నిరాశగా ఉన్నా మొత్తానికి సంతోషంగానే ఉన్నాడు. తండ్రి అయినందుకు గర్వానుభూతి అనుభవిస్తూ పొంగిపోతున్నాడు. ఆప్యాయంగా ఆమె చేతిని నొక్కి "కంగ్రాట్యులేషన్స్" అన్నాడు.

"మీ కోరిక తీర్చలేకపోయాను"

"ఇందులో నీ తప్పేముంది. నువ్వు నిమిత్తురాలివి. ఏ విత్తనం నాటితే ఆ మొక్కే కదా వచ్చేది!"

అతడంత తేలిగ్గా చెప్పే సరికి అపనమ్మకంగా చూసింది. అసలే అందరి ప్రతిస్పందనా తన ఊహలకి భిన్నంగా ఉండే సరికి అయోమయంలో ఊగిసలాడుతోంది.

ఇన్నాళ్ళూ తను అనవసరంగా ఎన్ని భ్రమలు అల్లుకుందో, ఎంత ఒత్తిడికి లోనైందో, ఎన్ని నిద్ర లేని రాత్రులు గడిపిందో, మరెన్ని పీడకలలు ఎదుర్కొందో గుర్తొచ్చే సరికి ఆమె కళ్ళు గంగా గోదావరులయ్యాయి. తన భయాలు అనుమానాలు ఎంత అర్థరహితమో తెలిసోస్తాంటే 'నేన్నిజంగానే పిచ్చి తల్లిని' అనుకుంది.

బిడ్డకు జన్మనివ్వడం ముఖ్యం గాని ఏ బిడ్డకు అన్నది అప్రస్తుతం. అనవసర విషయానికి అధిక ప్రాముఖ్యత నిచ్చి తీయని అనుభూతుల్ని కలుషితం చేసుకోవడం, పీడ కలలతో నింపుకోవడం నిజంగా పిచ్చితనమే! ఆడబిడ్డ అయినా మగబిడ్డ అయినా ఒకేలా కంటుంది. ఒకే పాలు ఇస్తుంది. ఒకే ప్రేమ అందిస్తుంది. మరెందుకా తేడాలు? షిట్! ట్రాష్!

మంచు విడిపోయింది. పరమానందం ఉప్పెనై పొంగింది. బిడ్డని గుండెలకు గాఢంగా హత్తుకుంది మందాకిని. "యస్ మైడియర్ డాటర్. మనం సృష్టికర్తలం. ఉయార్ గ్రేట్! ఫరెవర్ గ్రేట్!"

★★★★★

**With Best Compliments from**



**Ram & Girija Kolluri**

---

**With Best Compliments from**



**Eppanapally Family**

# అలుపెరుగని పోరాటం


– నేమాని సుజనా దేవి

(దీపావళి కవితల పోటీలో ప్రథమ బహుమతి గ్రహీత!)

అనాదిగా ఉన్న దురాచారాలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న నన్ను
ఆడది కాదు ఆడ సివంగి నంటున్నారు
విద్యలో వేతనం లో కూలీలో కులం లో వివక్షను ప్రశ్నిస్తే
ఆడపిల్ల కాదు ఆడపులి నంటున్నారు
పసి పిల్లల మాన ప్రాణాలతో చెలగాటాన్ని వ్యతిరేకిస్తే
బరితెగించిన బజారుదాన్ని అంటున్నారు
ప్రేమంటూ దోమంటూ చదువు కద్దు తగులుతున్నవారిపై ఫిర్యాదు చేస్తే
భయం లేక తెగించిన దాన్నంటున్నారు
ఇరుగు పొరుగుల మాటలు తుమ్మ ముళ్ళై గుచ్చుకుంటున్నాయని మానేస్తే
తలబిరుసుతో ఎవరితో మాట్లాడని పొగరుబోతు నంటున్నారు
పనిచేసే చోట పర్సనల్ విషయాలు తూటాలై పేలుతున్నాయని చెప్పకపోతే
టిప్పు టాపు గున్న నాకు టెక్కెక్కువ అంటున్నారు
ఎవరి జోలికెళ్ళక నా పని నేను చేసుకుంటుంటే
గర్వంతో కళ్ళు నెత్తి కెక్కాయంటున్నారు
ఎక్కడి కెళ్ళినా నాకిష్టమైన నా కారు నేనడుపు కుంటూ వెళితే
నలుగురిలా లేనని, నలుగురిలో కలవని గర్విష్టి నంటున్నారు
పెళ్ళి చేసుకోకపోయినా, చేసుకున్నాక తప్పు నాదికాకపోయినా
ఆత్మాభిమానంతో ఒంటరిగా ఉంటే తెగించిన దాన్నంటున్నారు
కూచున్నా నిల్చున్నా పడుకున్నా పడుకోకపోయినా ఉన్నా లేకున్నా
ఏ పని చేసినా తప్పు నాదే అంటున్నారు
అందుకే నేనిప్పుడు అనాదిగా ఉన్న వివక్ష పై అలుపెరుగని పోరాటమే చేస్తున్నా
ఏ తప్పూ చేయకపోయినా రాళ్ళేసే వాళ్లకి
షీ బృందమై టోల్ ఫ్రీ నంబర్ నై సమాధాన మవుతున్నా ....
తొలుతగా భయమెరుగక సమరంలో దూకిన
అలనాటి మహిళా మణులనే ఆదర్శంగా తీసుకుంటున్నా
ముళ్ళ బాటైనా సరిచేస్తూ నా తర్వాతి తరానికి బాట చూపుతున్నా ...
నేనిప్పుడీ యుద్ధంలో సమిధగా నైనా రాలడానికి సిద్ధంగా ఉన్న మహిళా కమాండర్ని .

**This page is sponsored by: Sri Boggavarapu Lavakusha**

With Best Compliments from




With Best Wishes from



**Rohini Kumar Vemula & Family**

# రికోటా చీస్ బర్ఫీ

**స్రవంతి వల్లభనేని**

*ఈ మధురమైన స్వీట్ చేసుకోవడం చాలా సులువు. దీని రుచి మాత్రం అమోఘం. దీనిని చేసుకోవడానికి కావలసిన పదార్థాలు అమెరికన్ పచారీ దుకాణం లో దేనిలోనైన సులభంగా దొరుకుతాయి. దీన్ని చిటికెలో చేసుకోవచ్చు కూడా.*

**కావలసిన సామగ్రి:**

1 కప్ రికోటా చీస్

1 కప్ కండెన్స్ డ్ పాలు

1/4 కప్ వెన్న

**తయారు చేయు పద్ధతి:**

ముందుగా ఒక మైక్రోవేవ్ సేఫ్ బౌల్ తీసుకుని అందులో 1 కప్ రికోటా చీస్, 1 కప్ కండెన్స్ డ్ పాలు వేసి, రెండు నిమిషాలు కలిపి, 1/4 కప్ వెన్న వేసి కలిపి మైక్రోవేవ్ లో 10 నిమిషాలు పెట్టి ఆన్ చేయాలి.

ప్రతి 2 నిమిషాలకి తీసి కలిపి మళ్ళీ పెట్టాలి. ఆలా దగ్గర పడే వరకు చేసుకోవాలి.

తరువాత ఒక ప్లేట్ కి నెయ్యి రాసి అందులోకి ఈ బర్ఫీ మిక్స్ వేసి సమానంగా పరుచుకోవాలి కొంచెం చల్లారిన తరువాత ముక్కలు గా కోసుకుని వాటి పైన పిస్తా కానీ, బాదాంతో కానీ అలంకరించుకుంటే,

మనకు ఇండియాలో స్వీట్ షాప్ లో దొరికే కోవా స్వీట్స్ లాగా, తక్కువ శ్రమతో అమోఘమైన రుచితో ఈ స్వీట్ ని చేసుకోవచ్చు.

---

# మొక్క జొన్న పిండి జంతికలు

**బోగా మనోహర**

(దీపావళి వంటల పోటీలో ప్రత్యేక బహుమతి గ్రహీత)

*మామూలుగా మురుకులు చెయ్యటానికి వాడే శనగపిండి కాకుండా అమెరికన్ స్టోరులో దొరికే Cornmeal Flour తో మురుకులు చెయ్యవచ్చు.అది ఎలాగో ఇక్కడ వివరిస్తున్నాను మీరు కూడా ఒక సారి ట్రై చేసి చూడండి.*

**కావలసిన సామగ్రి:**

1 కప్ మొక్కజొన్న పిండి

1/2 కప్ బియ్యపు పిండి

1 టీ స్పూన్ జీలకర్ర

1 లేదా 2టీ స్పూన్ నువ్వులు

1/2 లేదా 1టీ స్పూన్ వాము

1/2 టీ స్పూన్ లేదా రుచి ప్రకారం కారం

రుచికి తగినంత ఉప్పు

1 టీ స్పూన్ వెన్న

2 టీ స్పూన్ వేడి నూనె

పచ్చి నూనె - జంతికలు వేయించటానికి సరిపడినంత

**తయారు చేయు పద్ధతి:**

ఒక బౌల్ తీసుకొని అందులో పైన చెప్పిన విధముగా మొక్కజొన్న పిండి, బియ్యం పిండి, జీలకర్ర, నువ్వులు, వాము, కారం, ఉప్పు, వెన్న, వేడి నూనె వేసి అన్నీ బాగా కలిసే విధముగా ఉండలు లేకుండా కలపాలి.. తర్వాత నీరు తీసుకొని కొంచెం, కొంచెంగా కలుపుతూ మెత్తటి ముద్దలా చేసుకోవాలి. (పిండిని మరీ పలచగా కలుపుకోకూడదు).

ఇప్పుడు కలిపిన పిండిని చిన్న, చిన్న ఉండలుగా చేసుకొని జంతికల గొట్టాలలో నింపుకోవాలి.

స్టవ్ ఆన్ చేసి బాణలి పెట్టి, వేడిచేసి, అందులో పచ్చి నూనె పోసుకొని బాగా మరిగించుకోవాలి. అలా మరిగిన నూనెలో గొట్టాలలోని పిండితో జంతికలలాగా నొక్కుకొని జారవిడచాలి. దోరగా వచ్చేంతవరకు వేయించి, నూనె గరిటలతో తీసి నూనె వడిసేంతవరకు ఉంచి, పేపర్ నాప్కిన్ పరచిన ప్లేటులో పెట్టుకోవాలి.

అంతే కరకరలాడే ఎంతో రుచికరమైన మొక్కజొన్న జంతికలు సిద్ధం.


తెలుగు కళా సమితి
Telugu Fine Arts Society
A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org
TFAS Talent Search
Music
Competitions
తెలుగు కళాసమితి కళాన్వేషణ
Motivate your musical instincts!
Perform from comfort of your home of initial rounds of the competition,
Promote your musical talent.
Competition Categories
• Solo Singing
• Instrumental
Age groups
8-13, 14-18, 19+
Venue:
Edison, NJ
Competitions are held on
October 13th 2019
Every participant gets a free ticket to TFAS Deepavali Celebration Event.
Registration cost
$10 per participant
Last date for Registration : October 5th, 2019
For Details Contact
Register at www.tfasnj.org
Sudhaker Uppala - 732 491 6503
Renu Tadepalli - 848 248 7285
Venu Yeluri - 908 397 7914
Ranga Rao Madisetty - 973 207 0132
Damu Gedala - 856 577 7112
Jyothi Gandi - 732 208 9599
Madhu Rachakulla - 913 220 9172
Prameela Gopu - 732 670 6575
Usha Darisipudi - 732 718 4184
digitalaya • +91 9246 578 478


తెలుగు కళా సమితి
Telugu Fine Arts Society
A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org
TFAS Talent Search
DANCE
COMPETITIONS
తెలుగు కళాసమితి కళాన్వేషణ
TFAS Talent Search is
an exciting opportunity for contestants from
all age group to showcase their Dancing talent.
Competition Categories
• Classical
• Movie/Pop
• Folk
Competitions are held in
October 20th, 2019
Venue:
Kendall Park NJ
Every participant gets a free ticket to TFAS Deepavali Celebration Event.
Registration cost
$10 per participant
Last date for Registration :
October 5th, 2019
For Details Contact
Register at www.tfasnj.org
Sudhaker Uppala - 732 491 6503
Renu Tadepalli - 848 248 7285
Venu Yeluri - 908 397 7914
Ranga Rao Madisetty - 973 207 0132
Damu Gedala - 856 577 7112
Jyothi Gandi - 732 208 9599
Madhu Rachakulla - 913 220 9172
Prameela Gopu - 732 670 6575
Usha Darisipudi - 732 718 4184
digitalaya • +91 9246 578 478


తెలుగు కళా సమితి
Telugu Fine Arts Society
www.TFASNJ.org
TFAS TENNIS
TOURNAMENT 2019
Tournament date : October 5 & 6
Registration Last Date :
October 4
Location:
W.W.P. High School North
90 Grovers Mill Rd,
Plainsboro Township NJ 08536
Rules & Registration @ http://www.tfasnj.org
• Boys & Girls
• Men open
• Men doubles
• Men 50+
• Men open Final
• Mixed doubles
For more details contact :
• Ramakrishna Seethala Rseethala@gmail.com
• Naren Bandaru naren493@gmail.com
• Vijay Saradhi Nara vijaynara@yahoo.com
• Sudhakar Uppala 732 491 6503
• Ranga Madisetty 973 207 0132
• Madhu Rachakulla 913 220 9172
• Renu Tadepalli 848 248 7285
digitalaya • +91 9246 578 478


తెలుగు కళా సమితి
Telugu Fine Arts Society
www.TFASNJ.org
TFAS
BADMINTON
TOURNAMENT-2019
Tournament date : October 20
Location:
International Badminton Center,
3775 Park Avenue, Edison, NJ
Registration
Last Date :
Oct 15
Rules & Registration @ http://www.tfasnj.org
For more details contact :
• Ramakrishna Seethala Rseethala@gmail.com
• Raghu Kagita rkagita@gmail.com
• Sudhakar Uppala 732 491 6503
• Ranga Madisetty 973 207 0132
• Madhu Rachakulla 913 220 9172
• Renu Tadepalli 848 248 7285
digitalaya • +91 9246 578 478

# భవ్యసంగమం

– దుర్గాప్రసాద్

(దీపావళి కవితల పోటీలో ద్వితీయ బహుమతి గ్రహీత!)

కెంజాయ కిరణాల కాంతులీనే వనాలు
కల్యవేళ శుకపికాది, కిలకిలల స్వనాలు
నిశాపుష్ప పరిమళాల ప్రత్యూష పవనాలు
శీతాకాలపు దినాగమనాలు
నా ఎదురుచూపులంతమయే శుభ శకునాలు !

మోడువారిన తరుల బారులు,
బంగరురంగుల పంటచేల బాలింతలు
కాలగమనపు కాలిబాటపై కనిపించే ఋతువర్ణ చిత్రాలు !
రాలిన ఆకుల రుద్రభూమి ఇది, అయినాసోయగాల స్వర్గమే నాకు,
నీవున్నావుగా నా మదిలో మరి, నా వలపుల గదిలో అమరి!
నా తలపుల కావిడిపై నిను మోసుకొస్తున్నా
మంచున తడిసిన మళ్ళగట్లపై,
ఒదుపుగా నిలబడుతూ, నీ జ్ఞాపకాలలో జారుతూ!


ప్రశాంత ప్రభాతం మౌన మునిలా ఉంది
ప్రమోద ప్రస్థానానికి ఆరంభంలా ఉంది!
మరెంతో లేదు దూరం, మనం కలుసుకునే ఆతీరం!
చైత్ర మాసపు తొలికిరణం, నీరాకను తెలిపే శుభతరుణం!

శిశిర తమస్సును దునిమే కాంతి ఖడ్గం నీవు
సస్య సేద్య తపస్సుకు క్రాంతి మార్గం నీవు
శ్రమజీవి కన్నుల ఆశా జ్యోతి నీవు
సకల జనులకు అన్నపూర్ణ నీవు
భవ్యమవాలి మన సంగమం!
వసంతమా ! నీ కొరకే నా నిరీక్షణం!

---

## సినీ ప్రహేళిక

దరిసిపూడి ఉష



**1,2 అడ్డం**: క్రాంతి కుమార్ గారి, సుహాసినిల స్త్రీ వాద చిత్రం

**1 నుంచి 6 వరకు అడ్డం:** వాణిశ్రీ గారి పునర్దర్శనం, విరామం తర్వాత ఈ చిత్రం తో.. కాంతారావు గారి నిర్మాణం

**1 నిలువు:** జగపతి బాబు, అనుష్క నాయకా, నాయికలగా చిత్రం.. ఇంటికి అతిధులుగా వచ్చేవారికి మనం పలికేది

**3 నిలువు:** చిన్నప్పటి జ్ఞాపకాలను తట్టి లేపే దూరదర్శన్ కార్యక్రమము.. సాయిధరం తేజ హీరో నటించిన చిత్రం..

**3 అడ్డం:** సీతా రామ పుత్రుల అద్భుత చిత్రం.. అంజలీ దేవిని సీతగా పూజించిన జనం..

**(5,1 )అడ్డం** : నాగార్జున నటనను అద్భుతంగా ఆవిష్కరించిన చిత్రం, ఇంటచబుల్స్ ఫ్రెంచ్ సినీమాకు తెలుగు రూపాంతరం

**(5,5 )అడ్డం** : దెయ్యం పరంపర చిత్రాలలో లారెన్స్ తీసిన చిత్రం.. పాత కథానాయిక పేరుతో వచ్చిన చిత్రం తర్వాతదే..

**6 నిలువు** : భారతంలోని కపట పన్నాగ సూత్రధారి పేరుతో వచ్చిన ఈ చిత్రం,సూర్య తమ్ముడు హీరో




# శ్రీ జొన్నవిత్తుల రామ లింగేశ్వర రావు
# మరియు
# శ్రీ వడ్డేపల్లి కృష్ణ గార్లతో
# సాహితీ కార్యక్రమం
# చిత్ర మాలిక













# చేయని తప్పు

– నేమాని సుజనా దేవి

(దీపావళి కథల పోటీలో మొదటి బహుమతి గ్రహీత!)

'థాంక్స్ అమ్మా….' బస్ ఎక్కేప్పుడు రెండు చేతుల్లో సంచులతో అవస్థ పడుతున్న ఆమెను చూసి ముందు సీట్లో కూర్చున్న శైలజ వెళ్లి సంచులు లోపల పెడితే కృతజ్ఞతాపూర్వకంగా చూస్తూ అంది ఆమె.

'ఫర్వాలేదమ్మా….' అంటూ తన పక్క ఉన్న సీట్ చూపించింది. శైలజ పక్క కూర్చుంటూ సంచులు తన ముందుకి జరుపు కుంది. 'ఎక్కడికెళ్ళాలమ్మా…'మాట కలిపింది ఆవిడ.

'వరంగలమ్మా…' 'ఏంటీ…..తల్లిగారి ఊరా…'

'ఆ……..చెల్లి కూడా అక్కడే ఉంటుంది…'

'పేరంటానికా..' శైలజ చేతి లోని బ్యాగ్ చూసి అంది. ''ఆ…..'

'పెళ్ళా……' 'కాదమ్మ…చెల్లిలికి శ్రీమంతం …………'

'ఓహో ..అలాగా…మీ ఆయనేం చేస్తుంటాడు….'

'ఇక్కడే బ్యాంకు లో జాబ్ చేస్తారు…'

'మరి నీ కెంత మంది పిల్లలు…..'

శైలజ భయపడిన ఆ ఉపద్రవం రానే వచ్చింది…….. 'ఇంతలో శైలజ అదృష్టం కొద్దీ ఆమె సెల్ మోగింది. శైలజకు కళ్ళల్లో నీళ్ళు ఉబికుబికి వస్తున్నాయి. ఎందుకు తనకీ నరక యాతన…ఎప్పుడు ఎక్కడికెళ్ళినా నీ కెన్ని బంగళాలున్నాయి.. నీకెంత ఆస్తి ఉంది నీ కేన్ని నగలున్నాయి అనేం అడగరు గానీ, నీకేంతమంది పిల్లలున్నారని మాత్రం అడుగుతారు. ఇందులో తను చేసిన తప్పేమైనా ఉందా…. బస్ ఆగింది. ఆమె ఆలోచనల దారం తెగింది.

'ఇక్కడ బస్ పది నిమిశాలాగుతుంది…. 'డ్రైవర్ దిగుతూ అన్నాడు.

'అమ్మ బాబోయ్…ఇంకెన్ని మనస్సు తూట్లు పొడిచే మాటలు వినాల్సి వస్తుందో…ప్రయాణాల్లో ఆపద్బాంధవిలా తెచ్చుకున్న పుస్తకం తీసింది.

'ఆ…. నాకది కావాలె… 'చిన్నపిల్ల ఏడుపు వినబడుతుంటే తల తిప్పి చూసింది. తన వెనక కూర్చున్నావిడ ఒళ్లో చిన్నపిల్లోడున్నాడు. ఆమె పక్క ఆరేళ్ళమ్మాయి కూర్చునుంది. బస్ లో కెక్కి బిస్కెట్ పాకెట్స్ అమ్ముతున్న అబ్బాయినిచూస్తూ ఏడుస్తోంది ఆ అమ్మాయి. పక్క సీట్లో కూర్చున్న పిల్లలు బిస్కెట్ పాకెట్స్ కొనుక్కుని తింటుంటే తనకూ కొనివ్వమని మారాం చేస్తూ ఏడుస్తోంది అమ్మాయి.

'అరె….ఊర్కోమన్నానా…తర్వాత కొనిస్తాలే. నాన్న తెస్తానన్నాడు గదా…' గదమాయిస్తోందామే. బిస్కెట్ తింటున్న పిల్లలు మరింత ఊరిస్తూ గర్వంగా ఆ అమ్మాయి వంక చూస్తూ తింటుంటే ,ఆపుకోలేక మళ్ళీ ఏడుస్తోందా అమ్మాయి.

'ఎక్కడి పిల్లలమ్మా…చెప్తుంటే నీక్కాదు…. 'తల్లి కోప్పడుతోంది. నిరుపేదరాలిలా ఉంది. మాసిన ముతక చీర కట్టుకుంది. పిల్లలు కూడా అట్లాగే ఉన్నారు. శైలజ ఆ బిస్కెట్లు అమ్మే అబ్బాయిని పిలిచింది. రెండు పాకెట్స్ తీసుకుంది. బస్ కదుల్తాండడంతో అతను దిగి పోయాడు. ఆ రెండూ ఆ అమ్మాయి వైపు చాపింది తీసుకోమని. ఆ అమ్మాయి, తెసుకోవాలని ఆశగా ఉన్నా, తల్లి మొహం చూస్తోంది, తల్లి కోప్పడుతుందేమోనని.

'తీసుకోమనమ్మా…ఫర్వాలేదు .. పిల్లలు కదా….. 'శైలజ చిరునవ్వుతో అంది.

ఆమె మొహం చింకి చాటంతయ్యింది.

'ఎందుకు లేమ్మా…. మీ పిల్లల కోసం తీసుకున్నావేమో….'మళ్ళీ గుండెల్లో గునపాలు.

ఆమె అనాలని అనక పోయినా అనాలోచిత మాటైనా మనస్సు నింతగా తూట్లు పోడుస్తుందని ఇప్పుడే తెలుస్తుంది.

'లేదు… మీ పిల్లల కోసమే తీసుకున్నాను. మీ దగ్గర చిల్లర లేనట్లుంది. అబ్బాయి దిగిపోతున్నాడు…పిల్లలు ఏడుస్తున్నారు కదాని..'

'నేను తీసుకోమంటే గాని తీసుకోరు…తీసుకోవే తీసుకో…ఆంటీ ఇస్తుంది కదా…'ఆమె అలా అన్నదో లేదో ఉత్తర క్షణం లో రెండు బిస్కెట్ పాకెట్లు అమ్మాయి చేతిలో ఉన్నాయి. ఆమె ఒకటి కొడుక్కి ఇచ్చింది. ఆమె కళ్ళల్లో కన్నతల్లిగా గర్వం. ఆ పిల్ల ముద్దు చేష్టలకు మురిపెం, ప్రేమ తొంగి చూస్తున్నాయి.

' భలే హుషారుగా ఉన్నారే……' శైలజ అంది.


నేనిలా అంటున్నానని కాదుగాని …. అబ్బో ఏం

# డా. మేడసాని మోహన్ గారిచే సాహితీ కార్యక్రమం - చిత్ర మాలిక












తెలివనుకున్నారు .. దీనికి అయిదేల్లేమో గాని, అప్పుడే పుస్తకమంతా చదివేస్తుంది.' పిల్లల గురించి చెబుతూ పోతుంది. ఆమె కళ్ళల్లో పిల్లల గురించి చెప్పాలనే తపన, గర్వం. ఇంతలో ఆమె దిగాల్సిన స్టేజి వచ్చింది. పిల్లలతో సామానుతో కష్టపడుతుంటే ఆమెను దిగమని, సామాన్లు కిందికి అందించింది, పాపను కూడా కిందకు దింపింది. ఆమె పిల్లలతో టాటా చెప్పించింది.

'మీ పిల్లలను కూడా తీసుకొస్తే బావుండేది కదా... స్కూల్ కేల్లారా..' మళ్ళీ ఉరుమూ మెరుపూ లేని పిడుగు, పక్కావిడ మాటలతో.

చిరునవ్వు నవ్వుతూ సెల్ఫ్ రింగ్ ప్రెస్ చేసి ఫోన్ వచ్చినట్లు మాట మార్చింది. దైవ కృప తో మరో ఉపద్రవమేమీలేకుండా వెంటనే దిగాల్సిన గమ్యం వచ్చింది.

అంగ రంగ వైభవంగా అక్కడ శారద శ్రీమంతం జరుగుతుంది. ఒక్కొక్కరు వచ్చి బొట్టు పెట్టి, పసుపు రాసి, గాజులు వేసి ఫలహారాలు, పండ్లు ఒల్లో పెడుతున్నారు.

శైలజ వంతు రాగానే లేచి తను తెచ్చిన చీర, స్వీట్లు చెల్లి కిష్టమని ఎంతో కష్ట పడి చేసిన పెద్ద లడ్డూలు తీసుకుని వెళ్ళింది. బొట్టు పెట్టి లడ్డూలు అయిదు చేతి లోకి తీసుకుంది. అందరి లాగే తలవంచి ఒడిలో పెట్టబోతుండగా, 'ఆగు... శైలజ .. ఆగమ్మా... నువ్వు పెట్టకు.... మీ అత్త రాలేదా....రాకపోతే మీ అమ్మ పెడుతుందిలే --- 'శారద అత్తా అంది. అంతా నిశ్శబ్దం ....అందరి కళ్ళూ ఆమె వైపే తిరిగాయి. శైలజ కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి. అక్కడ కూర్చున్న వాళ్ళు చిన్న చిన్నగా గుసగుసగా అనుకుంటున్నారు...... అంతా తననే అణువణువునా గుచ్చి గుచ్చి చూస్తున్నట్లుగా, ప్రతి కదలిక చూస్తున్నట్లు ఆమెకు తెలుస్తోంది. కరడు గట్టిన నేరస్తుని బోనులో నిలబెట్టి నప్పుడు అందరి చూపులు ఎలా చూస్తాయో.. అలా బోనులో నిలబెట్టిన నేరస్తురాలిలా నిలబడింది శైలజ వణుకుతున్న చేతుల్లోని ఫలహారాలు అదే తాంబాలం లో పెట్టింది. అక్కడే భూమి బద్దలై అందులో కి వెళ్లి పోతే బావుండుననిపించింది ఆమెకు. నీళ్ళు కళ్ళ నుండి రాకుండా ఉండడానికి, అవి ఎవరి కళ్ళల్లో పడకుండా ఉండడానికి అదేదో సామాన్యంగా తీసుకున్నట్లు నటించడానికి సర్వ శక్తులు ఒడ్డింది. నెమ్మదిగా లేచి వెనక్కి వచ్చింది. ఆ పరిస్థితి తప్పించుకోవడానికా, ఆమెను కాపాడ్డానికా అన్నట్లు ఫోన్ మోగింది. ఎప్పటికీ తిట్టుకునే ఫోన్ ను ఆ సారి దైవంలా ఆదుకున్నందుకు శత కోటి నమస్కారాలు చేస్తూ ఆ నెపం తో ఫోన్ పట్టుకుని బయటకొచ్చింది. ఫోన్ ఆన్ చేసింది. అటునుండి శ్రీవారు 'హలో ఎం చేస్తున్నావు శైలూ.... చేరుకున్నావా....' అంటున్నారు.

అప్పటి వరకు ఆపుకున్న దుఃఖం ఉదృతమై కట్టలు తెంచుకున్నట్లు ఇక ఆమె మాట వినకుండా బయటకు వెల్లువలా వచ్చేసింది. ఇందులో తను చేసిన తప్పేమైనా ఉందా.తన తప్పో ఆయన తప్పో ఉందా.ఆమె మనస్సు వేతన పడుతోంది.

చెప్పు .... శైలూ ఎందుకేడుస్తున్నావ్.... మళ్ళీ ఏమన్నా జరిగిందా... ఎవరైనా ఏమైనా అన్నారా...'

'అనాల్సిన అవసరం లేదండీ.. కేవలం చూపులు చాలు. నాకెందుకీ నరకం. నాకు ఈ అవమానాలతో బతకాలనిపించడం లేదు.. మనమేం తప్పు చేసామండీ. ఎంతమంది డాక్టర్ల దగ్గర కెళ్ళాము. ఎన్ని గుళ్ళు తిరిగాం. ఎన్ని పూజలు చేసాము. ఎన్ని ఉపవాసాలున్నాము. కనబడ్డ రాయి కల్లా మొక్కాము.. చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేసాం. ఇంకేం తప్పు చేసామండీ--- మనకెందుకీ శిక్ష.. నేనిక్క డొక్క క్షణమైనా ఉండను. అందరి మధ్య నన్ను వేలేసినట్లు అనిపిస్తుంది. అంతా మాట్లాడుకుంటూ నేను రాగానే మాటలాపేస్తారు. అందరి కళ్ళు నన్నే గుచ్చి గుచ్చి చూస్తున్నట్లు, నా గురించి గుస గుస లాడుకున్నట్లు అన్పిస్తుంది. మీకు తెలుసు, అందుకే నేనెక్కడికీ వెళ్లనని... అలాగని నేను బాధపడుతున్నట్లు మా చెల్లికి తెలియడం, ఇంత సంతోషకరమైన సమయంలో దాని మనస్సు నొప్పించడం నాకిష్టం లేదు. ప్లాస్టిక్ నవ్వులైనా పెదాలపై అతికించుకుని, కన్నీటి సముద్రాలను కళ్ళ వెనక దాచేయడం నా వళ్ళ కాదు. ఫంక్షన్ అయిపోగానే మీ దగ్గర నుండి అర్జంట్ ఫోన్ కాల్ వచ్చిందని వచ్చేస్తాను. ....మనస్సు ప్రశాంతంగా ఉండడానికి నాలుగు రోజులుండి రమ్మన్నారు కదా... నాకు కేవలం మీ దగ్గరే ప్రశాంతం అండీ.... నేనెక్కడా ఉండలేనండీ...'

'నువ్వు బాధ పడకు శైలూ.... నీకెలా ఇష్టమైతే అలాగే చేయి...సరేనా... బాధతో కడుపు మాడ్చుకోకు... ఏమైనా తిను...ఏడవకు..... సరేనా..... జాగ్రత్తగా వచ్చెయ్..బస్ ఎక్కగానే ఫోన్ చేయి....సరేనా--- బై...'

అతి కష్టం పై రెండు గంటలు ముళ్ళపై నున్నట్లు గడిపింది. చెల్లితో ఎదో సాకు చెప్పి బయల్దేరింది. మాటలు పంచుకోవడానికి, పెంచుకోవడానికి, కనీసం ఎవరికైనా సహాయం చేయడానికి భయపడుతోంది. పొరపాటున మాటలు పెరిగి పిల్లల వైపు దారి తీస్తుందని....

బస్ స్టాండ్ లో చిన్న చిన్న పిల్లలు అడుక్కుంటున్నారు. పిల్ల తల్లి జోలెలో పాపని ఉంచుకుని అడుక్కుంటోంది. 'నీ కడుపు సల్లగుండ.....నీ పిల్లలు సల్లగుండ....' శైలజ వేసిన పెద్ద నోటు చూసి దండం పెడుతూ అంది. శుష్క మందహాసం చేసింది శైలజ. ఫంక్షన్ లో జరిగిన అవమానం, వద్దనుకున్నా మరుపుకు రావడం లేదు. పదే పదే తొలుస్తూ మనస్సును పదునైన రంపం తో కోస్తున్నట్లనిపిస్తుంది. అసలు ఆ సంఘటన తల్చుకుంటే అదే క్షణం లో అక్కడికక్కడే భూమి బద్దలై అందులో కూరుకు పోతే బావుండనిపించింది.

దిగేముందు భర్తకు ఫోన్ చేయడంతో అతనొచ్చి పికప్ చేసుకున్నాడు. కారు నడుస్తుంది. శైలజ ఆలోచనల్లో పడింది. భర్త ఎదో మాట్లాడుతున్నాడు. కారు ఆగింది. ఆలోచనలనుండి బయటపడి దిగి చుట్టూ చూసి ఉలిక్కి పడింది.

'సాయి కరుణ అనాధాశ్రమం. ' ఎదురుగుండా తాటికాయంత అక్షరాలతో ఉన్న బోర్డ్ ఉంది. అయోమయంగా భర్త వంక చూసింది. భర్త ఎం మాట్లాడకుండా ఆమె చుట్టూ చేయి వేసి లోనికి తీసుకెళ్ళాడు.

ఆఫీస్ రూమ్ లో కూర్చున్నావిడ అతన్ని చూడగానే లేచి,'నమస్కారం సర్...రండి సర్....రండి...నమస్తే మేడం...' అంటూ వినయంగా నమస్కరిస్తూ ముందున్న కుర్చీలు చూపించింది.

ఇద్దరూ కూర్చున్నారు. 'శైలూ....ఈవిడ శారదమ్మ గారు. చిన్నప్పుడే తల్లి తండ్రులను పోగొట్టుకున్నా ఏంతో కష్టపడి చదువుకుంది. అనాధల కష్టాలు స్వయంగా అనుభవించింది కనుక తన జీవితాన్ని అనాధల సేవకే వినియోగించాలనుకుని ఇలా ఈ ఆశ్రమంలో వారందరికీ సేవలు అందిస్తోంది. ఇప్పటివరకు ఆమె సంపాదించినదంతా వారి సంక్షేమానికే ఖర్చు పెట్టింది. కానీ అందరిని పోషిస్తూ మంచి చదువులు చెప్పించడం భారమవడం తో వాళ్ళను వీళ్ళను అడిగి ఎలాగో నడిపిస్తూ వస్తున్నది. ఇటీవల ఆఫీస్ లో , అనాధ పిల్లలతో సాంస్కృతిక కార్య క్రమం చేయించగా చూసి మాట్లాడాను. పిల్లలంతా చాలా దయనీయ పరిస్థితుల్లో ఉన్నారు. ప్రేమాభిమానాలకు ముఖం వాచి ఉన్నారు. ఇటీవల ఒక పసి పాప రోడ్డు ప్రమాదం లో తల్లి తండ్రులను కోల్పోయిందని తనకు పని ఒత్తిడి ఎక్కువగా ఉండడంతో ఆమె ఆలనా పాలనా చూడడం కష్టమవుతుందని ఎవరినైనా పెంచుకునే వాళ్ళు ఉంటె చెప్పమని అడిగింది.

తర్వాత ఆలోచిస్తే నాకు అనిపించింది. ఎన్నెన్నో లక్షలు ఖర్చు పెట్టుకుని , టెస్ట్ ట్యూబ్ బేబీ ల వరకేల్లాం.... కానీ ఇలాంటి పాపను పెంచుకుంటే సమాజానికి సేవ చేసినవాల్లమవుతాం. ఇటీవల ఏంతో మంది సెలబ్రిటీలు ఇలా పిల్లల్ని దత్తత తీసుకుని చదివిస్తున్నారు. అలా ఆ పాపను మనమే ఎందుకు దత్తత తీసుకోకూడదు అనుకున్నాను. ఈ రోజు నువ్వు బాధపడుతుంటే నిన్నిక్కడికి తీసుకురావాలను కున్నాను.... నీకు ఇష్టమైతే ఆ పాపను తీసుకుందాం.... ' ఆపేసాడు శివ. ఈ లోగా లోపలున్న ఆయ చిన్న పాపను ఎత్తుకుని వచ్చి , శారదమ్మ సూచనల మేరకు శైలజ చేతి కందించింది. తెల్లగా పాలుగారే బుగ్గలతో చారెడేసి కన్నులతో కాళ్ళు చేతులు ఆడిస్తూ పాప ముద్దొస్తుంది. తొలిసారిగా పాపను తన చేతుల్లోకి ఇవ్వగానే ఎదో అనిర్వచనీయమైన అనుభూతి ఒళ్ళంతా పాకింది. బస్టాండ్ లో, సిగ్నల్స్ దగ్గర అడుక్కుంటున్న చిన్నపిల్లలు కళ్ళ ముందు మెదిలారు. పేదరికం పాపం కాదు .... ఎం తప్పు చేసారని వాళ్ళు అన్ని రకాల ప్రేమాభిమానాలకు దూరమయ్యారు... ఎదో మన కడుపులో పుట్టలేదని బాధ పడే బదులు ఇలా పెంచుకుంటే..పెంచుకోవడమే కాదు మరో ఇద్ద్దరిని దత్తత తీసుకుని ఇక్కడి వారి ఖర్చులు భరించాలి కూడా...

గర్వంగా పాపను ఆత్మీయంగా హృదయానికి హత్తుకుంది. పాప బల్లిలా కరుచుకు పోయింది. ఆశ్రమంలో ఉన్న గుడిలోని జే గంటలు మంగళకరంగా 'శుభం' అన్నట్లు మోగాయి.

తర్వాత శైలజ నలుగురిని దత్తత తీసుకుని, ఆలాంటి వారి కోసం ఒక ఆశ్రమం ఏర్పాటు చేసి, విధవలు, గొడ్రాలు అంటూ మానసికంగా హింసించే మూఢ నమ్మకాల పట్ల చేసిన పోరాటం ఆమె కు తెలీకుండానే సమాజం పై బాగా ప్రభావం చూపించడంతో ఆ ఏడాది ప్రధాన మంత్రి చేతి నుండి ఇచ్చే 'మహిళా రత్న' అవార్డ్ ఆమెను వరించింది. ఇప్పుడు ఒక సెలబ్రిటీగా అందరూ ఆమెనే ముందు ఆహ్వానిస్తున్నారు. ఆమె చేతితో పిల్లల్ని ఊయలలో వేయించడం, ఒడిలో ఫలహారాలు పెట్టించడం చేసి, తాము విశాల హృదయులమని నిరూపించు కోవడానికి ఆరాట పడుతున్నారు.

★★★★★

# మైసూర్ బజ్జి

**వేట రత్న**

**కావలిసిన పదార్థాలు :**

Self-Rising Flour - 4 cups

పెరుగు - 2 కప్పులు (తగినంత )

బేకింగ్ సోడా - చిటికెడు

ఉల్లిపాయలు - 1

పచ్చిమిర్చి (Jalapeño లాంటివి) – 2

(కారం రుచిని బట్టి)

ఉప్పు – తగినంత

అజ్వాయిన్ లేదా జీలకఱ్ఱ – 2 టీ స్పూన్లు

నూనె – తగినంత

**తయారుచేసే విధానం :**

ముందుగా ఉల్లిపాయలను చిన్న చిన్న ముక్కలుగా తరుగుకోవాలి. పచ్చి మిరపకాయలు కూడా సన్నగా తరుకుని పక్కన పెట్టుకోండి. ఇప్పుడు సెల్ఫ్ రైసింగ్ ఫ్లోర్ (పిండి) లో తరిగిన ఉల్లి ముక్కలు , మిరపకాయ ముక్కలు, ఉప్పు వేసి బాగా కలపండి. ఉల్లిపాయలో ఉన్న నీరు దిగుతుంది. తర్వాత పెరుగు, కొద్దిగా నీరు వేసి బాగా కలపండి. అవసరమైనంత పెరుగు వేయండి. మూడు వంతుల పెరుగు, ఒక వంతు నీళ్ళు ఉండేలా చూడండి. పిండి మరీ పల్చగా కాకుండా గారెల పిండిలా ఉండాలి. ఇప్పుడు అందులో బేకింగ్ సోడా, అజ్వాయిన్ కానీ జీలకఱ్ఱ కానీ వేసి కలపండి.

అలా కలిపిన పిండిని ఒక 2-3 గంటలు మూత పెట్టి పక్కన పెట్టండి. తర్వాత ఒక బాణలిలో నూనె పోసికాగనివ్వండి . నూనె కాగే లోపు పిండిని మరొకసారి కలిపి అవసరమైతే కొద్దిగా నీళ్ళు కలుపుకోండి. నూనె కాగాక, మంటను తగ్గించి పిండిని చిన్ని ఉండలుగా చేసి నూనెలో వేయ్యండి. పిండి బాగా పొంగుతుంది కాబట్టి చిన్న ఉండలు వేయండి.

ఇప్పుడు బజ్జిలను అటు ఇటు రెండు వైపులా తిప్పి బంగారు రంగు వచ్చే వరకు వేయించండి. తర్వాత ఒక గిన్నెలో ఒక టిష్యూ పేపర్ వేసి దానిలోకి తీసుకోండి. ఎక్కువగా ఉన్న నూనెని పీల్చేసుకుంటుంది (ఏదో మన తృప్తి అంతే :)). ఇదే విధంగా పిండిని మొత్తం బజ్జిలుగా వేయించుకోండి .

అంతే ఎంతో రుచికరమైన మైసూర్ బజ్జి /బొండాలు రెడీ. వీటిని చక్కగా కెచప్ తో కానీ చట్నీతో కానీ వడ్డించండి. వేడిగాను, చల్లగాను కూడా బాగుంటాయి. మీరు ఏదైనా pot-luck కి తీసుకు వెళ్ళితే అందరు మిమ్మలిని మెచ్చుకోవటం ఖాయం. ఇంకెందుకు ఆలస్యం వెంటనే ప్రయత్నించండి !!!



# ప్లీజ్, మాకూ బతకాలనివుంది!

– 'తిరుమలశ్రీ'

(దీపావళి కథల పోటీలో రెండవ బహుమతి గ్రహీత!)

'అమ్మా!' అన్న పిలుపు వినిపించి కళ్ళు తెరచాను నేను.

'నేనమ్మా! నీ అభాగ్యపు చిన్నారిని. నీ కడుపులోంచి ఎంత త్వరగా బైటపడదామా, ఎప్పుడెప్పుడు నీ ఒళ్ళో ఆడుకుందామా అని అర్రులుచాచిన---ఆ అదృష్టానికి నోచుకోలేకపోయిన---నిర్భాగ్యురాలిని---'

నా గుండె గతుక్కుమంది. ఆ మాట్లాడుతున్నది, గాలిలో తేలియాడుతూన్న ఓ బుల్లి 'ఆకారం'!

'అమ్మా! నేను ఏం పాపం చేసానని---బైటకు రాకుండానే నాబ్రతుక్కి చరమగీతం పాడేసారమ్మా? నేను కావాలని నీ కడుపులో పడ్డానా? నువ్వు, నాన్న కోరుకుంటేనే కదా వచ్చాను. నేను మీ ప్రేమఫలాన్నే కదమ్మా. నీ తొలిచూలు బిడ్డనే కదమ్మా! ఆడపిల్లగా రూపు దిద్దుకోవడమే నా తప్పా!?

'ఈ లోకంలోకి రావడానికి నేను తగనా? ఈ అందమైన లోకాన్ని చూడాలనీ, అమ్మ ఒడిలో ఆడుకోవాలనీ, అమ్మచేతి గోరుముద్దలు తినాలనీ, అమ్మ పెట్టే ముద్దులకు కిలకిలా నవ్వాలనీ, అమ్మ ప్రేమలో మునకలు వేయాలనీ--- ఆశించిన నా ఆశలన్నీ మురికి కాలువలో కొట్టుకుపోవడం--- నా దురదృష్టం కాక మరేమిటి!?

'నాకు తెలుసమ్మా, నన్ను వదలుకోవడం నీకిష్టంలేదనీ, అంతా నాన్నమ్మ మూలంగానేననీను. నాన్నంటే మగాడు. నాన్నమ్మ ఆడదే కదమ్మా. నామీద తనకెందుకమ్మా కక్ష? నీ నిస్సహాయతను ఆసరా చేసుకుని, నాన్నను ఎగదోసి, ఈ లోకాన్ని చూడకుండానే నా జీవనజ్యోతిని ఆర్పేసింది కదమ్మా. తన తల్లిదండ్రులు కూడా తనలాగే ఆలోచించియుంటే నాన్నమ్మ ఈ లోకంలోకి వచ్చుండేదేనా? తనకో న్యాయము, నాకో న్యాయమూనా!...

'నా భారం తొలగిపోయినందుకు ఇప్పుడు మీకందరికీ సంతోషమే కదమ్మా? కాని, అమ్మా! నేను ఏం నేరం చేసానని నాకు ఈ శిక్ష విధించారు? ప్రాణం పోసుకున్న నన్ను అంత నిర్దాక్షిణ్యంగా గర్భస్రావంతో నాశనం చేయడానికి మీకు మనసెలా ఒప్పింది. అలా చేయడంవల్ల మీరు హంతకులవుతారని ఎరుగరా? భ్రూణహత్య పాపం అంటారే! ఆ పాపం మీకు అంటదా?

'అమ్మా! ఆడపిల్ల భారం అనుకుంటే---పుట్టబోయే ప్రతి ఆడపిల్లనూ ఇలాగే సంహరిస్తూ పోతుంటే--- మగపిల్లలు ఎక్కడ నుంచి పుట్టుకువస్తారమ్మా? ఆడదాని కడుపులోంచి రావలసిందేగా? చెట్లకు పుట్లకు పుట్టరుగా?

'ఆడపిల్ల అయినంతలో చంపుకోనవసరంలేదమ్మా! మాకు పెళ్ళిళ్ళు చేయనవసరంలేదు. మాకోసం మీరు ఆస్తులు అమ్ముకోనవసరంలేదు. మగపిల్లలతో సమానంగా మమ్మల్ని చూడనవసరంలేదు--- మాపైన పిసరంత ప్రేమ చూపిస్తే చాలు! అంతకు మించి మీనుంచి మేము ఏమీ ఆశించం. వృద్ధాప్యంలో మిమ్మల్ని కంటికి రెప్పలా కనిపెట్టుకుని ఉంటాం. మమ్మల్ని ఈ లోకానికి తీసుకువచ్చినందుకు మీ ఋణం తీర్చుకుంటాం--- మగపిల్లల కంటె ఆడపిల్లలకే సెంటిమెంట్లు, ప్రేమలూ ఎక్కువని నీకు తెలియదా, అమ్మా?

'నా భారం తీర్చుకున్నందుకు మీరు తేలికగా ఊపిరి పీల్చుకుని ఉండవచ్చును. కాని, మీరు చేసిన ఈ ఘాతుకానికి మీ మనస్సాక్షి మిమ్మల్ని కుదురుగా ఉండనిస్తుందా? జీవితాంతమూ వెంటాడి వేధించదా?...

'నిన్ను 'అమ్మా' అని పిలుస్తుంటే నాకెంత హాయిగా ఆనందంగా ఉందో తెలుసా!... పిల్లలకు అమ్మ దగ్గర ఉన్న చనువు నాన్న దగ్గర ఉండదు కదమ్మా. అందుకే నా మనోభారాన్ని, ఆత్మఘోషను నీ దగ్గర దించుకుంటున్నాను--- అమ్మా! నాదో చిన్న విన్నపం--- మళ్ళీ నీ కడుపున పాపే పడితే, దయచేసి దానికి కూడా నాగతే పట్టించొద్దు. దాన్నైనా బతికి బట్ట కట్టనివ్వండి. ఈ లోకంలో కళ్ళు తెరవనివ్వండి. మీ ప్రేమామృతాన్ని గ్రోలనివ్వండి.

'చివరగా, నాది ఒకటే ఆశ, ఆకాంక్షాను — మానవులం అని చెప్పుకుంటున్నందుకు పిసరంత మానవత్వంతో మమ్మల్ని బతకనివ్వండి. మమ్మల్ని చంపకండి. ప్లీజ్, మాకూ బతకాలని ఉంది! ---'

'ఆకారం' అదృశ్యమయిపోయింది!...

ఎవరో వెన్నుదట్టినట్టు హఠాత్తుగా లేచి

కూర్చున్నాను నేను. అదంతా నా భ్రమా!...కలా?...

నా మదిలో ఆలోచనలు ఝుమ్మని రేగాయి... పెళ్ళయి మూడేళ్ళైనా ఇంకా 'నీళ్ళు' పోసుకోలేదని నిత్యమూ సాధించే అత్త పోరుకు అడ్డుకట్ట వేస్తూ, గర్భవతినయ్యాను నేను. పుట్టబోయే బిడ్డ ఆడో మగో తెలుసుకునేందుకు స్కానింగ్ చేయించుకోమంటే, ససేమిరా అన్నాను. కాని, తల్లి నస పడలేక, నాకు ఆరో నెల వచ్చాక బలవంతంగా స్కానింగ్ చేయించాడు నా భర్త, ఆడపిల్ల అని తెలియడంతో, అబార్షన్ చేయించుకోమని అత్తగారి పోరు. గర్భవిచ్ఛేదం నాకిష్టంలేదని స్పష్టం చేసాను. ఆ విషయమై నాకు, నా అత్తగారికీ మధ్య జరుగుతూన్న యుద్ధంలో నా భర్త తల్లికే వత్తాసు పలికాడు. తాను చేస్తున్న రియల్ ఎస్టేట్ బిజినెస్ అంతంతమాత్రంగానే ఉందట. ఆడపిల్ల భారాన్ని మోయలేనని ఖచ్చితంగా చెప్పేసాడు. అబార్షన్ చేయించుకోకపోతే నన్ను వదిలేస్తానన్నారు తల్లీకొడుకులు. ఆ అడ్వాన్స్డ్ స్టేజ్ లో అబార్షన్ తల్లి ప్రాణానికే ముప్పు తేవచ్చునన్న డాక్టర్ల సలహా చెవికి ఎక్కలేదు. నిస్సహాయ స్థితిలో తల వంచక తప్పలేదు నేను. తెల్లవారితే నాకు అబార్షన్ జరుగబోతోంది. అదే మనో వ్యధతో, తల్లడిల్లే మనసుతో కలత నిద్ర పోతూన్న నాకు — నా కడుపులోని బిడ్డ ఆ రూపంలో కనిపించి తన వ్యధను తెలుపుకోవడం...విభ్రాంతికి గురిచేసింది నన్ను. అది నా భ్రమ ఐనా, కల ఐనా — వాస్తవచిత్రంతో నా కళ్ళు తెరిపించింది. మార్గాన్ని సూచించింది. తెగువను, ధైర్యాన్నీ ఇచ్చింది.

అప్పటికప్పుడే ఓ దృఢనిశ్చయానికి వచ్చేసాను నేను — 'నా బిడ్డ అవసరం లేదనుకున్న కుటుంబం, నాకూ అవసరంలేదు. నేను చదువుకున్నదాన్ని. ఏ టీచర్ ఉద్యోగం చేసుకునైనా నా బిడ్డను నేను పోషించుకోగలను. మానవత్వం లేని ఆ మనుషులకు దూరంగా వెళ్ళిపోతాను. బిడ్డను కంటాను. పెంచి ప్రయోజకురాలిని చేస్తాను... అంతేకాదు, ఆడపిల్లల పట్ల సమాజంలో గల వివక్షతను రూపుమాపే దిశగా నాకు చేతనయింది నేను చేస్తాను...'

నా భర్త, అత్త గాఢనిద్రలో ఉన్నారు. గబగబా సూట్ కేసులో కొన్ని బట్టలు కుక్కుకుని...నా నగలు, నాది అనుకున్న సొమ్ము, నా ఎడ్యుకేషనల్ సర్టిఫికేట్లు తీసుకుని బైటపడ్డాను. కడుపులో కదలుతూన్న నా చిన్నారిని ప్రేమగా తడుముకుంటూ... ఆ చీకటి కడుపును చీల్చుకుంటూ... వెలుతురు రేఖలను వెదుక్కుంటూ... ముందుకు సాగాను.

★ ★ ★ ★ ★ ★


With Best Wishes from,



**Dr. Janani Krishna**

**&**

**Dr. Krishna Kocherlakota**

# శ్రీ అయ్యగారి శ్యామ సుందరం వీణ కచేరీ : చిత్ర మాలిక










# పాస్తా తో రెండు తెలుగు వంటకాలు

కురిచేటి మీన

## పాస్తా పకోడీలు

**కావలిసిన పదార్థాలు :**

1 కప్ ఉడకపెట్టిన పాస్తా

4 కప్పులు  వెజిటబుల్ నూనె

సరిపడినంత జొన్న పిండి (yellow corn flour)

సరిపడినంత అల్లం, వెల్లుల్లి పేస్ట్

సరిపడినంత ఉప్పు

1 స్పూన్ పచ్చిమిరప కాయ పేస్ట్

3 స్ప్రింగ్ ఉల్లి కాడలు

4 స్పూన్లు కొత్తిమీర

2 స్పూన్లు పచ్చ దిల్ ఆకులు

**తయారుచేసే విధానం :**

ఉడకపెట్టిన పాస్తాని చిన్న చిన్న ముక్కలుగా చేసి, దాంట్లో జొన్న పిండి, అల్లం వెల్లుల్లి పేస్ట్, పచ్చి మిరప కాయ పేస్ట్, ఉప్పు స్ప్రింగ్ ఉల్లి కాడలు, కొత్తిమీర, దిల్ ఆకులు వేసి కొంచెం నీళ్ళు జల్లి బాగా మెత్తగా కలపాలి.

పొయ్యి మీద బాండీ పెట్టి, నూనె వేసి, కాగబెట్టండి. నూనె కాగిన తరువాత పైన కలిపిన మిశ్రమాన్ని పకోడీ ల లాగా నూనె లో వేసి దోర గా వేయించండి.

ఈ పాస్తా పకోడీలు కరకరలాడుతూ చాలా బాగుంటాయి.




## పైనాపిల్ పాస్తా

**కావలిసిన పదార్థాలు :**

1 డబ్బా కూల్ విప్

1 డబ్బా అనాస ముక్కలు

1 డబ్బా తీపి కండెన్స్డ్ పాలు

1 పాకెట్ చిన్న పాస్తా ముక్కలు

**తయారుచేసే విధానం :**

పాస్తా ముక్కల్ని ఉడకబెట్టి నీళ్ళని మొత్తం వార్చేయండి. అలా వార్చేసిన పాస్తా ముక్కల్ని ఒక బౌల్ లో తీసుకొని, దానిలో కూల్ విప్ ని, కండెన్స్డ్ పాలని, అనాస ముక్కల్ని వేసి బాగా కలపండి.  వీలైనంతగా ఉన్న నీళ్ళన్నీ వార్చేయాలి.  ఈ బౌల్ని ఒక  గంట ఫ్రిడ్జ్ లో పెట్టేస్తే అది గట్టి పడుతుంది.

ఆ తరువాత గట్టి పడ్డ మిశ్రమాన్ని తీసి చిన్న బౌల్ లో వడ్డించి పెడితే రుచిగా ఉండి అందరూ  చాలా ఆస్వాదిస్తారు.





## Telugu Fine Arts Society

### Event Accounts (2019)

| Event Organized | Income | Expense | Profit/(Loss) |
|---|---|---|---|
| Trimurthy Day (March 31, 2019) | $3,104 | $3,175 | ($71) |
| Summer Picnic (August 4, 2019) | $2,310 | $2,380 | ($370) |
| Yoga Day (June 22, 2019) | 0 | $250 | ($250) |
| Art Workshop (July 14 –23) | $4,479 | $4,025 | $454 |
| Jonnavithula Literary Program (July 28) | $100 | $450 | ($350) |
| Medasani Literary Program (Aug 25) | 0 | $129 | ($129) |
| Ayyagari Veena Concert (Sept 22) | $1,220 | $1,011 | $209 |
| | | | |



# Wills and Estate Planning in New Jersey
# What you need to know.

- Ram Kolluri, MBA CFP®

*Note: This article is intended for general education purposes with regards to wills and estate planning in New Jersey. It is not intended to give any legal advice to the reader or to substitute the services of an attorney in drafting wills. As an introductory article, it does not cover many nuances of estate planning due to space limitations allotted to the article. Thus, the readers are strongly advised to seek the help of competent legal counsel so that wills can be drafted taking into consideration their individual facts and circumstances. Also, estate planning laws differ from state to state, and this article limits the discussion to the State of New Jersey only.*

### *What are wills and what is the process of Estate Planning?*

Wills are written legal documents by a living person naming and instructing an executor how to distribute his or her assets to heirs and discharge any liabilities upon death. "Estate planning" includes wills but also includes additional legal documents such as trusts, which are created by a person (prior to or at death) to protect and manage assets bequeathed to a spouse/heir or minors until they attain age of majority. Trusts can assist in managing one's assets after death. Estate planning may also include instructions relating to their healthcare or documents assigning powers to a spouse or other family members to temporarily manage financial affairs in the event of any disability.

### *What are the basic requirements of a valid will?*

- It must be in writing and signed by the testator (person signing the will).
- The testator must be of sound mind at the time of signing the will, and be able to understand the provisions contained in the will.
- It must be witnessed by two persons that are preferably not named beneficiaries in the will, and they must watch the testator and the other witness signing the will.
- The will may contain affidavits signed by the testator and the witnesses and notarized in order to avoid the necessity of having to produce the witnesses in the County Surrogate Court at the time of *probating* the will (it is a court proceeding that implements the provisions of the will).
- When a will contains such affidavits, it is called a "self-proving will", which makes probating the wills much simpler and cost efficient.
- The original will (with the testator's signature) must be preserved and presented to the court at the time of probate (copies are not accepted).
- A "Common Disaster" clause may be included in a will that stipulates alternative beneficiaries (other than the spouses), if both the spouses die in a common accident. The clause states that a person must survive the other spouse for a period of one hundred twenty hours or more in order to be considered a beneficiary of the will. Otherwise, the court assumes that both the spouses died at the same time, and the assets pass to the named heirs in the respective wills.

### *Who are the important persons named in the will that carry out the wishes of the testator?*

- **An executor** – that gathers information relating to the beneficiaries named in the will, assets and liabilities data, manages and preserves assets of the deceased pending distribution, files tax returns (income and estate) until the estate is fully distributed in accordance with the laws of the state.
  - An executor can be a family member that can seek competent help in managing the financial affairs of the estate, completing the probate process, and distributing the net assets in accordance with the wishes of the deceased.
  - It is generally a good idea that the executor is an informed consumer of financial affairs such as tax, investments and be able to understand any legal, financial, and accounting advice as needed.
  - A probate process might take up to a year or so to complete in larger estates. Named executor must be willing to devote the needed time and efforts to settle the estate. The executor must carefully understand this responsibility and agree to fulfill duties as required.
- **A guardian** – that cares for minor children (as a surrogate parent) when both the parents pass away.
- **A trustee** – that manages the assets relating to beneficiaries of the estate (including minor children)

when the testator stipulates such an arrangement in the will and outlines the conditions to be met for the management and distribution of the assets.

- **Back – up** executors, trustees and guardians are generally named in the wills to provide succession of responsibility if the named persons are either unable to or unwilling to perform their assigned duties.
- **Friend of the family** – that names new persons when one of the above-named persons in the will are either unable to or unwilling to serve in their designated roles or cannot be found at the time of probate.

***What are assets that are covered by the wills?***

- Investments held in Individual names such as stocks, bonds, bank accounts, real estate, business interests etc., which are *purchased with after – tax savings* of the decedent. In addition, assets held in Tenant in Common accounts will need to be probated based on the share held by the decedent.

***What are assets that are not covered by the wills?***

- Assets held in joint names and are titled with rights of survivorship – such as a primary residence or a Joint (WROS) bank account. These assets pass to the survivor by the title and are not a part of the probate proceedings.
- Retirement assets such as and IRA or 401 (k) plans which require naming of a beneficiary. If the deceased person fails to name a beneficiary or the beneficiary is no longer alive, then they become a part of the probate. If no primary or contingent beneficiary is on files, then the estate is the beneficiary of such retirement assets and will have to be probated.
- Life insurance policy proceeds that require naming of a beneficiary.

***What happens when a person dies without signing a will?***

- When a person dies without signing a will, then the probate process become subject to "intestate" court proceedings. At that time, the assets will be distributed in accordance with the state law – which may not reflect the desires of the deceased. An intestate probate process is often cumbersome and expensive.
- Heirs of the decedent may not automatically inherit the assets and the distribution may include unintended beneficiaries such as parents of the decedent.
- Minor children without a named guardian become wards of the surrogate court and their welfare will be looked after by a court appointed guardian.

***What is a letter of last instructions?***

- This is a separate document from the will that the testator writes to his executor and family members with instructions such as funeral arrangements or distribution of personal items with emotional attachment (such as a piece of jewelry).
- Names and address of beneficiaries, location of the original will, list of banks, brokerage accounts, real estate holdings, business interests, safe deposit lockers and keys etc.,
- List of pension accounts and life insurance policies (including the location of original policy documents if available), location of original deeds relating to real estate.
- List of debtors and creditors and their address along with location of original promissory notes.
- Any specific gifts to non – family members or college fraternities.
- Reasons for disinheriting a family member if necessary.
- Ideally, latest copies of bank, brokerage, and other financial asset related statements should be attached to this letter.

***What is a Durable Power of Attorney?***

- This document authorizes another person, such as a spouse or a family member, to temporarily manage the affairs of the testator when he is "incapacitated" – but alive and is unable to manage his affairs.
- Authorities granted under the power of attorney end when the testator dies.
- Powers of attorney can be either general or specific to the aspects of a testator's affairs such as managing a business or real estate ownership.

***What is a healthcare proxy?***

- This document specifies the testator's wishes in regards to his healthcare management – such as artificially extending life via mechanical processes or by heroic measures, particularly when informed medical opinion clearly states that there is no hope of

the patient either recovering or leading a normal life thereafter.

- Normally a family member such as the spouse is granted the powers under this document and it needs to be implemented under the guidance and supervision of competent medical help.
- Families may want to give this document to the hospital staff at the time of admission for any needed implementation.

***What are Living Wills?***

- Living wills are another form of the healthcare proxies that are mentioned above.
- They are usually signed by terminally ill patients and specify their wishes in regards to extending the life by artificial means such as ventilators or tube feeding.
- Patients (or their families) give these documents to the healthcare providers such as physicians and hospitals as a part of their medical records for implementation as appropriate.

***Can wills be revoked?***

- Yes, a testator can revoke a previously executed will at any time and sign a new will with different set of wishes and beneficiaries.
- Prudent planning indeed suggests a periodic review of the wills (at least once in two years) to ascertain if provisions of the will meet the wishes of the testator or if persons named in the will can carry out the functions so designated.

***Can a will writing be a "do it yourself" project?***

- Although the internet is full of "do it yourself" will websites and applications, it is generally advisable to have a competent legal counsel to prepare them in order to avoid needless and expensive hurdles at the time of probate – particularly in estates with significant assets.
- Before meeting legal counsel for preparation of wills, clear cut thinking of named beneficiaries, process of distribution etc., can help keep the costs of preparation of the will to a reasonable level.

***Are there any taxes payable on assets passed to heirs upon death?***

- Depending upon the level of assets passed to the heirs, the federal government imposes "Estate Taxes" with a credit on the taxes due.
- Similarly, the State of New Jersey imposes "inheritance tax" on heirs that are not lineal descendents (such as the spouse or children).
- It generally prudent to consult tax advisors and plan ahead for any potential impact of taxes upon inheritance, if possible.

***Should I discuss the contents of my will with my adult children, accountants, and/or financial advisors?***

- Depends upon the maturity of the children in understanding the financial affairs of the parents. Privacy issues relating to the assets may also have a bearing on this decision.
- If comfort exists between the parents and adult children in the above-mentioned factors, then certainly it makes sense to discuss the contents of the will, letter of last instructions and the financial picture of the family.
- Discussing the contents of the wills (or their drafts) with accountants and/or financial planners can only help in obtaining valuable guidance as to the estate planning and implementing them when needed.

***What are the impediments in completing an estate planning process?***

- Procrastination, even by well informed individuals, is often the main impediment in completing the process.
- Estate planning involves asking uncomfortable – but "what if" questions about their own mortality that many prefer to either ignore or punt them to "someday" when they intend to get to them (which often does not happen, and decades pass by).
- Other reasons include – we don't have enough assets, it is too complicated, too expensive, or I am too busy to attend this project.



*Mr. Ram Kolluri is the founding Chairman of Global Wealth Management, LLC Princeton, NJ (www.globalwealthllc.com) a federally registered investment advisory firm (established in 1983) with clients across the nation. Ram is currently a member of the TFAS advisory board and chairs its endowment committee.

# వేసవి వనభోజనాలు : చిత్ర మాలిక



# పరిష్కృందులు

## పింగళి వెంకట రమణ రావు

పెదరాయుడు గారి మనవడి నామకరణ మహోత్సవానికి పిలుపందుకొని సుశీల వెళ్లడానికి సందేహించింది. వెళ్లకపోతే బావుండదని అత్త సూర్యకాంతం బలవంత పెట్టడంతో వెళ్లకతప్పలేదు. పెదరాయుడు భార్య, "కాంతం కోడలు వచ్చింది. కాఫీ టిఫిన్ల సంగతి చూడండర్రా!" అని ముగ్గురి కూతుళ్ళకీ పురమాయించింది. "ఏం సుశీలా మీ అత్త కాంతానికి ఎప్పుడు మనవణ్ణో, మనవరాల్నో అందిస్తావు? ఎంతకాలం జాగ్రత్తలు తీసుకొంటారు. ఈ కాలపు పిల్లలు మరీనూ!" సుశీల భుజమ్మీద చెయ్యివేస్తూ, నవ్వుతూ లోగొంతులోనే అంది. సుశీల చిన్నగా నవ్వేసింది.

కార్యక్రమం, మధ్యాహ్నం భోజనాలు అయిన తర్వాత సుశీల ముభావంగా తిరిగివచ్చింది. అత్త సూర్యకాంతం కోడలు సుశీల దిగాలుతనం చూసి లాలనగా అంది. "సుశీ! పెదరాయుడి భార్య రాయుడమ్మకి వయసొచ్చినా నోటి దురుసుతనం మట్టుకు తగ్గలేదు. తన గుణం చిన్నప్పట్నుంచీ నాకు తెలుసు. మేమిద్దరం కోనసీమ కొత్తపేట అడపడుచులమే! నేనెప్పుడు తన్ని కలిసినా, తను నన్నెప్పుడు కలిసినా 'అంత పెద్దింట్లో నలుగురైనా పిల్లలు లేకపోతే ఎలాగే?' అని ఏదో సందర్భం సృష్టించి మాట్లాడుతుంది. రాయుడమ్మ మాటలు పట్టించుకోకు!" అంది.

సుశీలకి వళ్ళంతా తేళ్లూ, జర్రెలూ పాకినట్లనిపించింది. రాయుడమ్మ సరదాగా పూర్వీకుల పలకరింపుగా, చాదస్తంగా ఓ మాటంది కానీ, కావాలని మట్టుకు అందని తనకి అనిపించలేదు. అవకాశం తీసుకొని అత్తమ్మే ఆవిడ మనసులోని మాట చెప్పిందనిపించింది. "లేదత్తా! ఆవిడ అసంధర్భపు మాట ఏమీ అనలేదు. పలకరించి కాఫీ టిఫిన్ల సంగతి చూసింది!" అంది సుశీల.

అయితే అక్కడ పేరంటంలోని వాతావరణం పిల్లలని సంబాళించే తల్లుల సందడితో కొనసాగుతోంటే, తనకే ఏమిటో వెలితిగా అనిపించింది. రాయుడమ్మ అలా అన్నట్టుగా ఏమాత్రం తలూపినా అత్త ఆమెతో జగడానికి దిగుతుంది. ప్రస్తావన పొడిగించకుండా సుశీల అక్కణ్ణుంచి తన గదిలోకి దారి తీసింది. వివాహమై ఆరేళ్లు కావొస్తోన్నా కడుపు పండలేదు. మొదట రెండేళ్ళు పిల్లలు పుట్టకుండా జాగ్రత్తలన్నీ తీసుకొన్నారు. తర్వాత కావాలనుకొన్నా కోరిక ఫలించలేదు.

సూర్యకాంతం ఎరుకలసానిని పిలిచి, చాటలో రెండు కిలోల బియ్యం పోసి, సోది చెప్పమంది. ఎరుకలసాని బియ్యంలో వేళ్ళతో చాళ్లు గీస్తూ, ఇంట్లో పిల్లలు తిరిగే సూచనలున్నాయని చెప్పింది. గ్రామదేవతకి గరగల సంబరం చేయించలేదని కినుకుగా ఉందని చెప్పి, పూజలు చేయించమంది. సూర్యకాంతం గ్రామదేవతకి ప్రతి పూర్ణమి నాడు నైవేద్యం పెట్టి కొడుకూ, కోడళ్ళచేత ఒక్క మెతుకు కూడా వదల కుండా తినిపించింది. పురోహితుడి మాటలు విని నవగ్రహ పూజలు చేయించి నవధాన్యాలూ దానం చేయించింది. సూర్యకాంతం కూతురికి ముగ్గురు పిల్లలు. కొడుకునీ, కొడల్నీ కూతురింటికిపోయి మూడు నిద్రలు చేసి రమ్మంది. సూర్యకాంతం కూతురు తల్లికేమీ తక్కవకాదు. తానూ, భర్తా వెనక వరండాలో మడత మంచాలమీద పడుకొని, సుశీలనీ, అన్ననీ తమ పడగ్గదిలోకి నెట్టింది. సంతాన సౌభాగ్యం కలిగించే ఆ పురాతనకాలపు పందిరి మంచం ఏ విధంగానూ మేలు చేయలేదు. ఈ తంతులన్ని సుశీలకి మొహమాటంగా ఉండి చాలా అవస్థ కలిగించాయి. అయినా తల్లి కావాలన్న తపనతో అన్నీ భరించింది. భర్త ఆనందరావుకి తల్లి చాదస్తానికి ఒకింత నవ్వు వచ్చినా, సుశీలతోబాటు తనకీ తండ్రి కావాలని ఆతృతగానే ఉంది.

ప్రకృతి ధర్మాన్ని తొలి సంతోషాలకోసం అడ్డుకొన్నందుకు పార్శ్వఫలితమా ఇది అని ఆలోచించారు. మారుపేర్లతో పత్రికల వైద్యసలహాల నిపుణులకి ఉత్తరాలు రాశారు. 'అది కారణం కాదు, ఇద్దరూ పోయి ప్రత్యక్షంగా వైద్యపరీక్షలు చేయించుకోండి,' అని సలహాలు పొందారు. భార్యాభర్తలిద్దరూ చదువరులే కాబట్టి ముందస్తుగా పుస్తకాలు చదివారు. అనేకానేకమైన కారణాలు కనబడ్డాయి. భార్యాభర్తలిరువురిలోనూ, లేదా ఏ ఒక్కరిలోనైనా వైద్యపరిభాషలో పలు దోషాలున్న కారణంగా గర్భం ఫలించకపోవచ్చునన్న గ్రహింపు కలిగింది. కొత్తగాబోర్డు కట్టిన ఒక సంతాన సాఫల్య కేంద్రానికి పరుగు తీశారు.

LMA Workshop : చిత్ర మాలిక












డాక్టరు ధనయంత్రి, అమెభర్త ధనయంత్రీరావులు ఇరువురికీ ఎన్నో పరీక్షలుచేసి ఆనందరావుకి వీర్యపుష్టి సక్రమంగానే ఉన్నా, సుశీల అండోత్పత్తి మాసేణా సవ్యంగా జరుగుతోన్నా గర్భాశయంలో ఫలదీకరణకి అనువైన వాతావరణం లేకపోవడం మూలాన, ఆమె గర్భవతి కావటల్లేదని చెప్పారు. తర్వాత కొన్ని పరిష్కార మార్గాలు సూచించారు.

స్త్రీ విడుదలచేసిన అండాల్ని సేకరించి, పురుషుల వీర్యాన్ని శరీర బాహ్యంగా శోధన నాళికలో సంయోగపరిచి, అండం పిండరూపం దాల్చిన తర్వాత దాన్ని తిరిగి స్త్రీ గర్భాశయంలో ప్రవేశ పెట్టడం ఒక మార్గం.

అయితే గర్భాశయం పిండం పెరుగుదలకి వీలు లేనిదిగా ఉంటే, ఫలదీకరణ చెందిన అండాన్ని మరో స్త్రీ గర్భంలో పెరుగుదలకోసం ఉంచి, శిశు జననం జరిగిన తర్వాత ఆ బిడ్డని అసలు దంపతులకి అందచేయడం. ఆ శిశువులోని జన్యువులు కేవలం తల్లిదండ్రులవే ఉంటాయి కానీ అద్దె గర్భంతో సంబంధించి ఉండవు. అద్దె గర్భం పేరిట ఈ సాంకేతిక వైద్యసదుపాయం ఎంతోమందికి సంతాన సంతృప్తిని కలిగిస్తుంది. సుశీల, ఆనందరావుల సమస్య ఈ కోవకి చెందినది.

ఒకవేళ భర్తకి వీర్యపుష్టి కనక లేకపోతే, అజ్ఞాత వ్యక్తి వీర్యదానంతో భార్య అండాన్ని శోధన నాళికలో పిండోత్పత్తి జరిపి భార్య గర్భంలో ప్రవేశ పెట్టడం. లేదా భర్త వీర్యాన్ని మరొక స్త్రీ అండంతో బాహ్య సంయోగం కావించి భార్య గర్భంలో ప్రవేశ పెట్టడం.

అప్పటికే పరీక్షల రూపాన 50 వేలు సమర్పించుకొన్నారు. ఇంకా నాలుగున్నర లక్షల పైచిలుకు దాకా వ్యయం ఉంటుందనడంతో ఆలోచిస్తామన్నారు.

"రాష్ట్రంలోని ఒక గ్రామంలో ఒకామె ఉంది. మేము ఆమె వివరాల్ని కొన్ని నిబంధనల కారణంగా చెప్పలేము. అలాగే మీ వివరాలు కూడా ఆమెకు చెప్పలేము. ఆరోగ్యవంతురాలు. భర్త మగటిమికి లోటు లేకపోయినా వీర్యశక్తి లేనివాడు. కౌలు వ్యవసాయదారుడు. భార్య తన గర్భాన్ని అద్దెకివ్వడం పట్ల అతను సుముఖత వెల్లడి చేశాడు. ఆమె నవమాసాలూ మోసి, బిడ్డను కని, కడుపు బంధం తెంచుకొని మీకు అప్పగించాలి. మీరు చెల్లించే రుసుములో అత్యధికకభాగం వారికే యిచ్చుకోవాలి. నవమాసాలూ ఆమె ఆరోగ్యాన్ని తరుచూ పర్యవేక్షణలో ఉంచాలి. అదీ కాక ప్రభుత్వానుమతులు సంపాదించడంలోనూ ఖర్చులుంటాయి. యివన్నీ పోను మా వంతు చార్జీలలో పాతిక శాతం రాయితీ వెసులుబాటు యిస్తాం. మిమ్మల్ని బలవంత పెట్టడం లేదు. అలాగే ఆలోచించుకొని రండి." "ఆ పుట్టే బిడ్డ మా బిడ్డేనని ......?"సుశీల ఆగింది.

"ఆ బిడ్డ మీ యిద్దరి జన్యువుల రాశేనని నిర్ధారణ పరీక్షలు జరుగుతాయి."

సుశీల దంపతులు ఆలోచించుకోవడానికి వ్యవధి కావాలని మరోసారి అడిగి, సెలవుతీసుకొని ఇంటికి వెళ్ళిపోయారు.

ఆ రాత్రి ఇద్దరూ చర్చల్లో పడిపోయారు. స్త్రీ పురుషుల సంయోజనానికి వివాహమొక సామాజిక ధృవపత్రం. అదే కాక, పుట్టే సంతానానికొక వారసత్వ ధృవపత్రం. 'వంశ వారసత్వం కొనసాగాలన్న తపన జన్యువులదే. అలాగే మాతృత్వం పొందాలన్న ఆకాంక్షా జన్యువులదే.' ఇది ఇటీవలి జీవ శాస్త్రజ్ఞులు చెబుతున్నమాట. ఇక సామాజిక పరంగా ఆలోచిస్తే దంపతులకి సంతులేకపోతే పూజలూ పునస్కారాలూ చేస్తూ, తీర్థయాత్రలు చెయ్యడం ఒకనాటి హానికరం కాని ఆమోదయోగ్యమైన నమ్మకం. అది ఈనాటికీ కొనసాగుతోనే ఉంది. ఇకపోతే అపసవ్య మార్గాలెన్నో. తప్పంతా స్త్రీ నెత్తిన రుద్దేసి మరో వివాహం తలబెట్టడం ముఖ్యమైన ఒక పద్ధతి! చిన్నింటి కాపురం, లేదా అదే యింటిలో చిన్నరాణితో సహవాసం. లేదా తన కాపురం నిలబెట్టుకోడానికి స్త్రీ సాహసించి పరపురుష స్వాగతం చేయడం. అందుకనే మాతృత్వమొక సత్యం, పితృత్వమనేది ఒక నమ్మకమంటూ న్యాయశాస్త్రం చెపుతోనే ఉంటుంది.

అనాదిగా సమాజ సమ్మతమైన మార్గం దత్తత. ఉన్నది యిచ్చుకోడానికీ, వృద్ధాప్యంలో ఆదుకోడానికి, అటుపైన తలకింద కొరివి పెట్టడానికీ అయినవాళ్ళలోంచే ఎవర్నో ఒకర్ని దత్తత తీసుకోవడం. ఈ పద్ధతి చాలా కుటుంబాలలో అపార్థాలూ, తత్కారణంగా కలహాలూ రేపిన సందర్భాలు అనేకం. అందరి నోళ్ళు నొక్కాలంటే అనాథశరణాలయాలకి పరుగులు తీయడం.

తెలుగు టైమ్స్ పాఠశాల

Paatasala Inc., A 501 C (3) Certified, Non Profit Organisation

# అమెరికా లోని తెలుగు వారికి విజ్ఞప్తి

అమెరికాలోని తెలుగువారందరూ తమ పిల్లలకు తెలుగు భాష నేర్పించాలని ఇష్టపడుతుంటారు. అయితే కొన్ని ఇళ్ళలో ఎక్కువ, కొన్ని ఇళ్ళలో తక్కువగాను తెలుగులో మాట్లాడటం జరుగుతోంది. చాలామంది ఇళ్లలో తల్లితండ్రులు తెలుగులో మాట్లాడుతూ ఉంటే పిల్లలు ఇంగ్లీష్‌లో సమాధానమిస్తూ కనిపిస్తుంటారు. అలాంటి సందర్భాలలో తల్లితండ్రులే కొంచెం శ్రమ తీసుకుని, పట్టుబడితే పిల్లలు కూడా తెలుగులోనే మాట్లాడటం జరుగుతుంది.

ఈరోజు, 29 ఆగస్టు శ్రీ గిడుగు రామ్మూర్తి గారి పుట్టినరోజును తెలుగుభాషా దినోత్సవంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ శుభదినాన అమెరికాలో ఉన్న తెలుగు పిల్లలకు తెలుగు నేర్పించే వేదికగా ఉన్న 'పాఠశాల' వారంలో ఒక రోజును తెలుగురోజుగా పరిగణించాలని నిర్ణయించింది. గురువారం రోజుని ( Thursday - Telugu day ) తెలుగు రోజుగా తీసుకుని తల్లితండ్రులు ఆ రోజున తమ పిల్లలతో తెలుగులోనే మాట్లాడాలని కోరుతున్నాము.

తెలుగు సోదరసోదరీమణులారా

వారంలో ఒకరోజు తప్పనిసరిగా ఇంట్లో, బయటా తెలుగు మాట్లాడండి!

మీ పిల్లలకు తెలుగు వచ్చేలా శ్రమించండి!

గుర్తుంచుకోండి...

ప్రతి గురువారం – తెలుగువారం

పాఠశాల

Paatasala Inc..
A 501 C(3)certified Non -profit Organisation
www.paatasala.net

**MAKE EVERY THURSDAY - A TELUGU DAY**

*An Initiative of Paatasala*

అయితే శాస్త్రవిజ్ఞానం ముందంజ వేయడంతో వంశపారంపరత్వం భ్రష్టు పట్టిపోకుండా, మర్యాదలు మంట కలవకుండా, కట్టుకొన్నదాన్ని నట్టేట ముంచకుండా రాజీ మార్గంలో సంతానసాఫల్య మార్గాలు మాతృత్వ వాంఛల్ని నెరవేరుస్తున్నాయి. పూర్వకాలపు పుత్రకామేష్టి యాగాల్లోని అంతరార్థం ఇదే కాబోలు ననిపించింది వారిద్దరికీ. యజ్ఞఫలంగా అగ్ని అందించే యజ్ఞపాయసాన్ని సేవించి రాణులు గర్భధారణను సాధించడం.

ఆధునిక యుగంలో 1977-78 లోని తొలి ప్రయోగాల తర్వాత పుట్టిన బిడ్డకి ముద్దుగా శోధన నాళిక బిడ్డగా నామకరణం చేశారు. మనదేశంలో 1988 లో ఈ సాంకేతిక పరిజ్ఞానం అడుగు పెట్టి, స్థిరపడి, ఆ తర్వాత ఇప్పుడు దేశ జనాభా 133 కోట్లు దాటినా, ప్రభుత్వాలు తూతూ మంత్రంగా కుటుంబ నియంత్రణ పథకాల్ని అన్యమనస్కంగా కొనసాగిస్తున్నా, నిరుద్యోగ రాక్షసి కోరలు విప్పుతున్నా, ఊరూరా బహుముఖాలుగా సంతాన సాఫల్యకేంద్రాలు వెలుస్తున్నాయి. వ్యాపార ప్రచారాలు సాగుతున్నాయి. 'మాకు మా బిడ్డే కావాల'న్న సంతాన వాంఛకు' దోహదం కలిగిస్తూ 'మీకు మీ బిడ్డే ముద్దు!' అనే గళంతో ప్రకటనల పర్వం కొనసాగుతోంది. 'మీకు సంతు లేకపోతే అనాథల్ని పెంచుకోండి,' అని ప్రభుత్వం ప్రబోధించడం లేదు. అనాథ శరణాలయాల పాలన విషయమై తగిన శ్రద్ధ వహించటల్లేదు.

కుటుంబాంతర దత్తతలు తిరోముఖం పట్టి, సంతాన సాఫల్య కేంద్రాలు అభివృద్ధి చెందుతోంటే, అనాథ శరణాలయాలవైపు ఏ కొద్దిమందో దృష్టి సారిస్తున్నారు. తామూ అటువైపు ఆలోచించడానికి నిశ్చయించుకొన్నారు.

"ఏమైందర్రా? డాక్టర్లు ఏమన్నారు?" ఒక రోజు సూర్యకాంతం ఉన్నట్టుండి అడిగింది.

"నాలోనే లోపముందనీ, ఎవర్నైనా పెంచుకోమనీ సలహా యిచ్చారమ్మా!" అన్నాడు ఆనందరావు. ఉన్న నిజం చెప్పేస్తే తల్లి మరో వివాహం చేసుకొమ్మని సతాయిస్తుందేమోనన్న భయం వల్ల అలా అబద్ధమాడాడు. సుశీల భర్తవైపు కంటి తడుపుతో చూస్తూ, కొంగుతో కళ్లు తుడుచుకొంది.

"అయితే ఇంకా ఆలశ్యమెందుకు? వచ్చే ఆదివారం వెళ్ళి అనాథశరణాలయాన్ని చూద్దాం, ఏకంగా ఇద్దర్ని చంక నెత్తుకొచ్చేద్దాం!" అంది సూర్యకాంతం.

కాగల కార్యం గంధర్వులే తీరుస్తారన్న సూక్తిలో వాస్తవముందని ఆనందరావు అనుకొన్నాడు.

"దానికీ చాలా అనుమతులూ అవీ కావల్సిన తతంగముందమ్మా! వెంటనే తీసుకురావడానికి కుదరదు. కానీ నువ్వన్నట్టుగా ఆదివారం వెళ్ళి ఏ సంగతీ తెల్చుకొని వద్దాం!" అన్నాడు.

ఆదివారం ముగ్గురూ పది కిలోమీటర్ల దూరంలో ఉన్న 'కరుణా అనాథ శరణాలయా'నికి వెళ్లారు. పదిరోజుల పాపల నుంచీ ఆరేళ్ళ వయసుకల బాలబాలికల వరకూ ఉన్న ఓ ప్రాథమిక అనాథ శరణాలయమది. మందిర ప్రాంగణాల్లో, బస్టాండుల్లో, రైల్వేస్టేషన్లలో, చెత్తకుండీలలో, నిర్దాక్షిణ్యంగా వదిలివేయబడ్డవారు, ప్రమాదాలలో తల్లిదండ్రులను కోల్పోయి బతికి బయటపడ్డవారు - ఇలా ఎందరివో నేపథ్య చరిత్రలు. జాతి మతాలు తెలియని వారు, అయినా సమాజంలోని క్రౌర్యానికి ప్రత్యక్ష సాక్షులు.

అందర్నీ చూసిన తర్వాత "అమ్మా నీ యిష్టం!" అన్నాడు ఆనందరావు.

"నల్లగా ఉన్న ఆ పదిరోజుల పాపనీ, కాలు అవిటిగా ఉన్న ఆ అయిదేళ్ల బాబునీ పెంచుకోండి. మీరు తీసుకొనే దత్తతలో మరింత అర్థముంటుంది. మన కుటుంబానికి ఓ పై స్థాయి గౌరవం లభిస్తుంది. అయితే అంతిమ నిర్ణయం సుశీలదే!" అంది సూర్యకాంతం.

ఆనందరావు పైకి కరకుగా కనిపించే తల్లి విజ్ఞతకు విస్తుబోయాడు. సుశీలకీ అత్తమ్మ మాటల్లోని వాస్తవికత కొట్టవచ్చినట్లు అవగతమైంది.

"అలాగే అత్తమ్మా! ఇద్దర్నీ నా కంటి పాపల్లా చూసుకొంటాను! ఆశీర్వదించండి!" అంది సుశీల.

తమ నిర్ణయాన్ని తెలియజేసి, 'అనుమతులు త్వరగా తీసుకురండి,' అని అభ్యర్థించి, తిరుగు ముఖం పట్టారు.*






Contact me about a career that can better your financial future while helping others with theirs.

**Thevan Theivakumar**
**Executive Partner**
CLF®

**Phone:** **(732) 744-3763**
**Cell:** **(732) 319-8758**
**ntheivakuma@ft.newyorklife.com**

**New York Life Insurance Company**
379 Thornall Street
8th Floor
Edison, NJ 08837

To learn more about our awards and recognition visit: www.newyorklife.com

SMRU1694783 (Exp. 9/30/2018) EOE M/F/D/V/SO

Insure. Prepare. Retire.

**Be good at life.**

Government of School Education of AP

&

తెలుగు ✿ టైమ్స్

పాఠశాల

*Paatasala Inc., A 501 C (3) Certified, Non Profit Organisation*

సమర్పించు

# తెలుగు పలుకు

4 సంవత్సరాల తెలుగు బోధన

...ఆన్‌లైన్‌ద్వారా కూడా తెలుగులో శిక్షణ

## Register Online Today | Registrations Open!!

## Classes begin from SEPTEMBER 2019-20

### Centres

**ROBBINSVILLE | SOMERSET | NORTH BRUNSWICK**

---

* ఎన్ఆర్ఐ తెలుగు పిల్లలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పాఠశాల ఇంక్, యుఎస్ఎ అందిస్తున్న అపురూప కానుక
* 5 సంవత్సరాలు నిండిన పిల్లలకు క్లాస్ రూమ్ మరియు ఆన్ లైన్ ద్వారా తెలుగు బోధన
* 2వ మరియు 4వ సంవత్సరాంతంలో ఉతీర్ణులైన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సర్టిఫికేట్ ల ప్రదానం
* శాస్త్రీయ పద్ధతిలో రూపొందించిన సిలబస్
* ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రచురించిన పాఠ్యపుస్తకాలు

**Courses:**
TAARANGAM | PALUKU
ADUGU | PARUGU | VELUGU

**Fee $250**

Contact Details:

| RAM VEDANTHAM | KUMAR TADEPALLI | ROJA VENKAT |
|---|---|---|
| Area Director - (732) 543-4655 | Center Director - (609) 619-1790 | Center Coordinator - (732) 762-1835 |
| SOMERSET | ROBBINSVILLE | NORTH BRUNSWICK |

Registrations at
**www.paatasala.net**

mana TV | TV5 NEWS

మన తెలుగు.. మన పిల్లల కోసం...

paatasala4usa

# Thanks to all our Supporters/Sponsors

# Thanks to all our Media Partners